రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 300 మంగళవారం 18-11-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-



## సీఎం పదవికి నీతీశ్ రాజీనామా

### - 20న కొలువుదీరనున్న కొత్త ప్రభుత్వం

- 35 నుంచి 36 మంది మంత్రులు ఉండే అవకాశం

**బిహార్ :** బిహార్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు సన్నాహాలు మొదలయ్యాయి. ఈ మేరకు నీతీశ్ సీఎం పదవికి రాజీనామా చేశారు. నవంబరు 20న నూతన ప్రభుత్వం కొలువుదీరనుంది. ఆ రోజున నీతీశ్ కుమార్ మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరుకానున్నారు. 35 నుంచి 36 మంది మంత్రులు ఉండే అవకాశం ఉందని కేంద్ర మంత్రి, హిందుస్తాన్ అవామీ మోర్చా-ఎస్ అధిపతి జితన్ రామ్ మాంఝీ చెప్పారు.
బీజేపీ నుంచి 16 మంది మంత్రులు, జేడీయూ నుంచి 14 నుంచి 15 మంది, లోక్‌జనశక్తి రామ్ విలాస్ పార్టీ నుంచి ముగ్గురు ఉంటారని మాంఝీ వెల్లడించారు. హిందుస్తాన్ అవామీ మోర్చా-ఎస్ నుంచి ఒకరు, రాష్ట్రీయ లోక్ మార్చ్ నుంచి మరొకరు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశముందని కేంద్ర మంత్రి మాంఝీ వివరించారు. ప్రభుత్వ ఏర్పాటుపై బీజేపీ బిహార్ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా ఉన్న కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో మాంఝీ ఇప్పటికే చర్చలు జరిపారు. రాష్ట్రీయ లోక్ మోర్చా అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహా కూడా

మిగతా 2లో

## డిసెంబర్ రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికలు..

- స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం
- రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ప్రారంభం - బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై చర్చ
- సౌదీ అరేబియాలో బస్సు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు సంతాపం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపు!
- సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం
- బీసీ రిజర్వేషన్ల అంశంలో తదుపరి కార్యాచరణపై చర్చ
- న్యాయ నిపుణుల అభిప్రాయాలతో రెండ్రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం



**హైదరాబాద్ :** సౌదీ అరేబియాలో బస్సు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు మంత్రివర్గం సంతాపం తెలిపింది. బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. మంత్రి అజారుద్దీన్, ఎంఐఎం ఎమ్మెల్యే, మైనార్టీ విభాగానికి చెందిన ఓ అధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని వెంటనే సౌదీకి పంపించాలని సూచించింది. చనిపోయిన వారి మృతదేహాలకు మత సంప్రదాయం ప్రకారం సౌదీ అరేబియాలోనే అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయించింది. బాధిత కుటుంబ సభ్యులను ఒక్కో కుటుంబానికి ఇద్దరు చొప్పున తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది.

స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ల పెంపుపై నిర్ణయం తీసుకునేందుకు ఈ నెల 23న మరోసారి సమావేశం కావాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. న్యాయ నిపుణులతో చర్చించి, వారి అభిప్రాయాలతో రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులను మంత్రివర్గం ఆదేశించింది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రిమండలి గురువారం సమావేశమై పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించింది. రాష్ట్రంలో హ్యామ్ విధానంలో మొదటి దశలో రూ.10,547 కోట్లతో 5,566 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇద్దరికన్నా ఎక్కువ సంతానం ఉన్న వారు స్థానిక సంస్థల్లో పోటీ చేయరాదన్న నిబంధనను తొలగించాలని కేబినెట్ తీర్మానించింది. రాష్ట్రంలో జనాభా నియంత్రణ పకడ్బందీగా అమలవుతున్నందున, ఇద్దరు పిల్లల నిబంధన అవసరం లేదని మంత్రివర్గం అభిప్రాయపడింది.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపు!**

మెట్రో రైలును ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే

మిగతా 2లో

సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ప్రారంభమైంది. స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజాపాలన వారోత్సవాల తరువాత ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. వచ్చే నెల 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఆ తరువాత ఎప్పుడైనా ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. పత్తి కొనుగోళ్లలో కేంద్ర ప్రభుత్వ విధానాలు, సీసీఐ విధించిన కొత్త నిబంధనలు చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. సీసీఐ కొత్త నిబంధనలను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం తప్పుపట్టిన విషయం తెలిసిందే.గిగ్ వర్కర్ల బిల్లు : తెలంగాణ ప్లాట్‌ఫామ్ ఆధారిత గిగ్ వర్కర్ల బిల్లు కేబినెట్ ఆమోదించింది. గిగ్ వర్కర్ల రిజిస్ట్రేషన్, సామాజిక భద్రత, సంక్షేమం బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

## హైదరాబాద్‌లో పెను విషాదం నింపిన సౌదీ బస్సు ప్రమాదం..

- ఒకే కుటుంబానికి చెందిన 18 మంది దుర్మరణం
- మృతుల్లో నసీరుద్దీన్, భార్య, ఇద్దరు కుమారులు, కోడళ్లు, ఆరుగురు చిన్నారులు.. నసీరుద్దీన్ రైల్వే రిటైర్డ్ ఉద్యోగి.. వచ్చే వారం హైదరాబాద్‌కి రావాల్సి ఉంది..
- ఎంబసీ, విదేశాంగ మంత్రులతో ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతోంది..
- 18 మంది అంత్యక్రియలు మక్కాలోని మదీనాలోనే జరుగుతాయి.. అక్కడే జరపమని ప్రభుత్వానికి చెప్పాం: నసీరుద్దీన్ బంధువులు



**సౌదీఅరేబియా :** సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది మృతుల వివరాలు అందుతున్నాయి. చనిపోయిన వారిలో విద్యానగర్ నల్లకుంటకు చెందిన రైల్వే రిటైర్డ్ ఉద్యోగి నసీరుద్దీన్(65) కుటుంబంలోని 18 మంది దుర్మరణం పాలయ్యారు. వీరిలో నసీరుద్దీన్, ఆయన భార్య ముగ్గురు కుమార్తెలు, కుమారులు, కోడళ్లు వారి పిల్లలు అంతా కలిపి 18 మంది మృత్యువాత పడ్డారు. వీరిలో 10మంది పిల్లలు ఉన్నారు.

**నసీరుద్దీన్ ఇంటికి టీపీసీసీ చీఫ్ :**
విద్యానగర్‌లోని నసీరుద్దీన్ ఇంటికి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ వెళ్లి వారి బంధువులను ఓదార్చారు. ఒకే కుటుంబంలో 18 మంది మృతి చెందడం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎంఐఎం ఎమ్మెల్సీ రహ్మత్ బేగ్ నసీరుద్దీన్ కూడా మృతుల బంధువులను పరామర్శించారు.

**ఒకే కుటుంబానికి చెందిన 18 మంది దుర్మరణం**
**- సౌదీ ప్రమాదంలో వెలుగుచూసిన విషాదం**

మంత్రి అజారుద్దీన్ సారథ్యంలో సౌదీకి : సౌదీ బస్సు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు రూ. 5 లక్షల

మిగతా 2లో



## నిర్ణయం మీరు తీసుకుంటారా..!! మమ్మల్ని తీసుకోమంటారా..!!

### తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పై సుప్రీంకోర్టు ఆగ్రహం..

**హైదరాబాద్:** బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల పై బీఆర్‌ఎస్ ఫిర్యాదు చేసింది. సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేయగా.. మూడు నెలల గడువుతో నిర్ణయం తీసుకోవాలని గతంలోనే స్పీకర్ కు సర్వోన్నత న్యాయస్థానం సూచనలు చేసింది. ఆ సమయం పూర్తయినా నిర్ణయం తీసుకోకపోవటంపై బీఆర్‌ఎస్ మరో సారి సుప్రీంలో కోర్టు ధిక్కరణ పిటీషన్ దాఖలు చేసింది. దీని పైన విచారణ సమయంలో స్పీకర్ కు సుప్రీం కీలక ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ స్పీకర్ కు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ ఇచ్చింది. ఎమ్మెల్యేల అనర్హత పైన రోజు వారీ విచారణ చేసి నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది. ఎమ్మెల్యేల పైన మూడు నెలల్లోగా విచారణ పూర్తి

మిగతా 2లో



## 21వేల సినిమాలు, 50 లక్షల మంది డేటా

- 'ఐబొమ్మ' రవి గురించి సంచలన విషయాలు వెల్లడించిన సీపీ
- ఐబొమ్మ కేసులో వివరాలను మీడియాకు వెల్లడించిన సజ్జనార్
- నిందితుడి వద్ద 21వేల సినిమాలు పైరసీ ద్వారా ఇమ్మడి రవి రూ.20 కోట్లు సంపాదించాడని వెల్లడి
- ప్రకటన విడదల చేసిన ఐబొమ్మ

2



2లో

ఢిల్లీ పేలుడు కారకులు పాతాళ లోకంలో దాక్కున్నా తీసుకువచ్చి

## కఠినంగా శిక్షిస్తాం

- అమిత్ షా

## ఉగ్రవాదులు, వారి మద్దతుదారులను భారత్ ఒకేలా చూస్తుంది

### - భారత ఆర్మీచీఫ్

- భారత్ ఎలాంటి బెదిరింపులకు లొంగదు
- భారత పురోగతికి అడ్డంకులు సృష్టించాలని చూస్తే వదిలేది లేదు
- భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది



2లో



2లో

## రష్యాతో వ్యాపారం చేసే దేశాలపై 500 శాతం సుంకాలు : ట్రంప్

- రష్యాతో వ్యాపారం చేస్తే అతి తీవ్ర ఆంక్షలు విధిస్తామన్న ట్రంప్
- సెనెట్ పరిశీలనలోని బిల్లుపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు
- టార్గెట్‌లో భారత్, చైనా, బ్రెజిల్

## బంగ్లా మాజీ ప్రధాని హసీనాకు మరణ శిక్ష

### - ఢాకా కోర్టు సంచలన తీర్పు

- మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారన్న అభియోగాలపై దోషిగా తేల్చిన ట్రైబ్యునల్



**బంగ్లాదేశ్ :** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఢాకాలోని ప్రత్యేక ట్రైబ్యునల్ మరణ శిక్ష విధించింది. ఆమెపై దాఖలైన హత్యానేరం కేసుల్లో ఈ మేరకు తీర్పు వెలువరించింది. ఇదే కేసులో బంగ్లాదేశ్ మాజీ హెూంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్ కమల్‌కు కూడా మరణ శిక్ష విధించిన ప్రత్యేత ట్రైబ్యునల్, అప్పటి పోలీస్ చీఫ్ చౌధురి అబ్దుల్లాకు ఐదేళ్ల కారా గార శిక్ష విధించింది. మానవత్వం లేకుండా నేరాలకు పాల్పడ్డారన్న

మిగతా 2లో

# డిసెంబర్ రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికలు..

అంశంపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించింది. ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునేందుకు అన్ని కోణాల్లో లోతుగా అధ్యయనం చేసేందుకు సీఎస్ నేతృత్వంలో ఉన్నతాధికారుల కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

అధికారుల కమిటీ నివేదిపై చర్చించి కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చే సిఫారసుల ఆధారంగా మెట్రో స్వాధీనంపై తుది నిర్ణయం తీసుకోవాలని మంత్రివర్గం తీర్మానించింది. వానాకాలం సీజన్‌లో పండించిన ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. కేంద్రం 50 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకే అంగీకరించినందున, మరో 15 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాలని కేంద్రాన్ని కోరాలని మంత్రివర్గం నిర్ణయించింది.

"రాష్ట్రంలో కొత్తగా 3 వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రైతులు పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని నిర్ణయించాం. కేంద్రం కొనుగోలు చేసినా, చేయకపోయినా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది."

– పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మంత్రి

**కొత్తగా మూడు వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు ఆమోదం :** హుజూర్‌నగర్, కొడంగల్, నిజామాబాద్‌లో కొత్తగా మూడు వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి కానున్నందున డిసెంబరు 1 నుంచి 9 వరకు "ప్రజా పాలన –ప్రజా విజయోత్సవాల"ను నిర్వహించాలని నిర్ణయించింది. నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయానికి అదనంగా 7 ఎకరాల భూమిని కేటాయించే ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నల్సార్ వర్సిటీ అడ్మిషన్లలో తెలంగాణ స్థానికుల కోటాను 25 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని తీర్మానం చేసింది. సికింద్రాబాద్ ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్ వరకు నిర్మించే ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం వినియోగించుకుంటున్న రక్షణ శాఖ భూములకు ప్రత్యామ్నాయంగా 435 ఎకరాలను అప్పగించాలని మంత్రిమండలి తీర్మానించింది.

శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికయ్యే వ్యయంలో మూడో వంతు రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు కేబినెట్ అంగీకరించింది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన ఎస్ఎల్‌పీని సుప్రీంకోర్టు కొట్టివేసిన అంశంపై మంత్రులు చర్చించారు. న్యాయ నిపుణులతో చర్చించి తదుపరి కార్యాచరణ ఖరారు చేయాలని నిర్ణయించారు.

**కేబినెట్ సమావేశానికి హాజరు కాని మంత్రి కొండా సురేఖ :** ఓఎస్డీ సుమంత్ తొలగింపుపై అసంతృప్తితో ఉన్న మంత్రి కొండా సురేఖ, కేబినెట్ సమావేశానికి హాజరు కాలేదు. మంత్రివర్గ భేటీ సాగుతున్న సమయంలోనే ఏఐసీసీ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్‌ను కొండా సురేఖ కలిశారు. మంత్రివర్గ సమావేశంలో కొండా సురేఖ అంశంపై చర్చ జరగలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కొండా సురేఖ ఎపిసోడ్‌ను సముద్రంలో తుఫానులా సృష్టించారని, అది టీ కప్పులో తుఫానేనని వ్యాఖ్యానించారు.

# హైదరాబాద్‌లో పెను విషాదం నింపిన సౌదీ బస్సు ప్రమాదం..

పరిహారం ఇవ్వాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించింది. మంత్రి అజారుద్దీన్ సారథ్యంలో ప్రభుత్వ ప్రతినిధి బృందం సౌదీ వెళ్లనుంది. ఈ బృందంలో ఎంఐఎం ఎమ్మెల్యే, మైనారిటీ విభాగానికి చెందిన అధికారి ఉండనున్నారు. మృతదేహాలకు సౌదీలోనే అంత్యక్రియలు చేయించాలని నిర్ణయం తీసుకున్నారు. కుటుంబానికి ఇద్దరిని చొప్పున తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అటు బీఆర్ఎస్ తరపున ఆ పార్టీ నేతల బృందం కూడా సౌదీ వెళ్లాలని నిర్ణయించింది.

"పెద్ద విషాదం ఇది. మక్కాలో ఉమ్రకోసం వెళ్లారు. అది పూర్తి అయిన తర్వాత మదీనా వెళ్లాల్సి ఉంది. మహ్మద్ ప్రవక్త తీర్థయాత్రకు వెళ్తారు. వెళ్లే దారిలోనే ఈ దుర్ఘటన జరిగింది. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో మంటలు వ్యాపించి అందరూ సజీవదహనం అయ్యారు. అక్కడ అన్నీ ఆటోమెటిక్ వాహనాలు ఉంటాయి. ఒక్కసారి డోర్ క్లోజ్ అయితే మళ్లీ ఓపెన్ కాదు. నసీరుద్దీన్‌కు చెందిన కుటుంబంలో మొత్తం 18 మంది చనిపోవడం బాధాకరం" –నసీరుద్దీన్ బంధువు

డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతోనే : మక్కా యాత్రికులతో వెళ్తోన్న బస్సును డీజిల్ ట్యాంకర్ ఢీకొనడంతో సౌదీ అరేబియాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. మక్కా యాత్రను ముగించుకొని మదీనా వెళ్తుండగా సోమవారం తెల్లవారుజామున 1.30 గంటల ప్రాంతంలో (భారత కాలమానం ప్రకారం) ఈ ఘోరమైన ఘటన జరిగింది. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనగానే మంటలు చెలరేగి వేగంగా బస్సు మొత్తానికి వ్యాపించాయి. ప్రమాద సమయంలో యాత్రికులంతా నిద్రలో ఉండటంతో మృతుల సంఖ్య ఎక్కువగా 45కు చేరింది. 20 మంది మహిళలు, 11 మంది చిన్నారులు సహా మొత్తం 45 మంది సజీవ దహనమయ్యారు.

**నల్లకుంటలో నసీరుద్దీన్ నివాసం సంతాపం తెలిపిన ప్రముఖులు :** రోడ్డు ప్రమాద ఘటనపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మదీనాలో భారత పౌరులకు జరిగిన ప్రమాదంపై తీవ్ర సంతాపం తెలిపారు. ప్రభావిత కుటుంబాలకు రియాద్‌లోని ఎంబసీ, జెద్దాలోని కాన్సులేట్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నాయని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. అలాగే మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆయన ప్రార్థించారు.

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన అసదుద్దీన్ :** సౌదీ రోడ్డు ప్రమాద ఘటనపై హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రియాద్‌లో భారత ఎంబసీతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. ప్రమాద ఘటనపై మరిన్ని వివరాలు సేకరించాలని వారిని కోరినట్లు చెప్పారు. హైదరాబాద్‌కు చెందిన రెండు ట్రావెల్ ఏజెన్సీలతోనూ కాంటాక్ట్ అయినట్లు తెలిపారు.

# 21వేల సినిమాలు, 50 లక్షల మంది డేటా

**హైదరాబాద్:** పైరసీతో సినీ రంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని సీపీ సజ్జనార్ తెలిపారు. దీన్ని కట్టడి చేయడంలో భాగంగానే ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. అతడిపై ఐటీ(ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం) యాక్ట్, కాపీ రైట్ యాక్ట్ కింద మరో 4 కేసులను నమోదు చేసినట్లుగా వెల్లడించారు. 'పైరసీకి సంబంధించి అంతకు ముందు ప్రశాంత్, శివరాజ్‌ను కూడా అరెస్టు చేశామని సజ్జనార్ చెప్పారు. ఇమ్మడి రవి సమాజానికి చాలా నష్టం చేకూర్చాడన్నారు. పైరసీ ద్వారా నష్టం చేయడమే కాకుండా బెట్టింగ్ యాప్‌లను కూడా ప్రమోట్ చేస్తున్నాడని సీపీ తెలిపారు. దీంతో బెట్టింగ్ భూతానికి చాలా మంది బలయ్యారన్నారు. ఒక వెబ్‌సైట్‌ను బ్లాక్ చేస్తే మరో కొత్త సైట్‌ను నిందితుడు తయారు చేశాడని వివరించారు. ఇలా 65 మిర్రర్ వెబ్‌సైట్లు నిర్వహించాడని ఆయన వెల్లడించారు. అంతకు ముందు సజ్జనార్‌ను సినీ రంగ ప్రముఖులు కలిసి ధన్యవాదాలు తెలియజేశారు.

**నిందితుడి హార్డ్ డిస్క్‌లో 21 వేల సినిమాలు :** 21 వేల సినిమాలు ఇమ్మడి రవి హార్డ్ డిస్క్‌లో ఉన్నాయని సీపీ సజ్జనార్ వెల్లడించారు. 1972లో విడుదలైన గాడ్‌ఫాదర్ నుంచి మొన్న వచ్చిన ఓజీ సినిమా వరకు అందులో ఉన్నాయన్నారు. రూ.20 కోట్లు పైరసీ ద్వారా సంపాదించాడని ఆయన వివరించారు. అందులో రూ.3 కోట్లు సీజ్ చేశామని సీపీ తెలిపారు. 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా రవి వద్ద ఉందని సీపీ వెల్లడించారు. ఇంత డేటా అతడి వద్ద ఉండటం ప్రమాదకరమన్నారు. దీన్ని సైబర్ నేరగాళ్లు వాడుకునే అవకాశం ఉందని సజ్జనార్ చెప్పారు.

**21వేల సినిమాలు, 50 లక్షల మంది డేటా – 'ఐబొమ్మ' రవి గురించి సంచలన విషయాలు వెల్లడించిన సీపీ**

%పోలీసులు వెంటపడ్డాక దేశ పౌరసత్వం వదులుకున్నాడు : ఇమ్మడి రవి స్వస్థలం ఏపీలోని విశాఖపట్నమని, బీఎస్సీ కంప్యూటర్స్ చదివాడని సజ్జనార్ తెలిపారు. అతడు వేరే పేర్లతో మహారాష్ట్రలో డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డులను తీసుకున్నాడని ఆయన వివరించారు. నిందితుడు మొదటి నుంచి నేర ప్రవృత్తితో ఉన్నాడన్నారు. సినీరంగం అప్రమత్తమై ఫిర్యాదు చేసినప్పుడు పోలీసులు అతడి వెంట పడ్డారని సజ్జనార్ వెల్లడించారు. దీంతో భారత పౌరసత్వాన్ని వదిలి కరేబియన్ దీవుల్లో ఉన్న సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ దేశ పౌరసత్వం తీసుకున్నాడని వివరించారు. ఫ్రాన్స్‌లో ఉంటూ వివిధ దేశాలు తిరిగేవాడన్నారు. 2019లో ఐబొమ్మ ప్రారంభించి 21 వేల సినిమాలు పైరసీ చేసినట్లుగా సజ్జనార్ తెలిపారు. అమెరికా, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్‌లో సర్వర్లను పెట్టాడన్నారు. 110 డొమైన్స్ కొనుక్కున్నాడని చెప్పారు. ఒకటి బ్లాక్ చేస్తే మరొకటి ఓపెన్ చేస్తూ పైరసీ సినిమాలు విడుదల చేశాడని సీపీ సజ్జనార్ వెల్లడించారు. ఈ రాకెట్‌లో ఉన్న మిగతా వాళ్లను కూడా బయటకు తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు.

" పైరసీ వల్ల సినీరంగానికి తీవ్ర నష్టం జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా పీడిస్తున్న సమస్య ఇది. ఎలాగైనా పైరసీని అరికట్టాలనే సంకల్పంతో పోలీసులు పనిచేయడం జరిగింది. నిందితుడిపై మరో నాలుగు కేసులు ఉన్నాయి. పైరసీతో పాటు బెట్టింగ్ యాప్‌ల వల్ల సమాజానికి తీవ్ర నష్టం జరుగుతోంది. నిందితుడు దాదాపు 65 మిర్రర్ వెబ్‌సైట్లను నడిపేవాడు. నిందితుడి హార్డ్‌డిస్క్‌లో 21 వేల సినిమాలు ఉన్నాయి. నిందితుడి వద్ద 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డాటా ఉంది. అది సైబర్ నేరాలకు గురయ్యే అవకాశం ఉంది. ప్రజలు పైరసీ సినిమాలు చూడవద్దని కోరుతున్నాం"

– సజ్జనార్, హైదరాబాద్ సీపీ

**అలాంటి మీమ్స్ చేస్తే కఠిన చర్యలు :** ఎవరో ఇచ్చిన సమాచారంతో నిందితుడు ఇమ్మడి రవిని పట్టుకున్నామనేది అబద్ధమని తాము సొంతగానే పట్టుకున్నట్లు సజ్జనార్ స్పష్టం చేశారు. నిందితులు ఎక్కడ ఉన్నా పోలీసులు పట్టుకుంటారని వివరించారు. సహకరించిన సినీప్రముఖులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. తమ దగ్గర 5 కోట్ల మంది ప్రజల డేటా ఉందని బెదిరించిన వారు కూడా ఉన్నారన్నారు. దమ్ముంటే పట్టుకోండని సవాలు చేసిన వారిని కూడా పట్టుకున్నామన్నారు. నిందితుడు ఇమ్మడి రవి అరెస్టు తర్వాత చాలా మంది మీమ్స్ వేశారని, ఇకపై ఇలాంటి వాటిని చేస్తే చర్యలు తీసుకుంటామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు.

**ప్రకటన విడదల చేసిన ఐబొమ్మ :** ఐబొమ్మ, బప్పం టీవీ వెబ్‌సైట్ల నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్టైన నేపథ్యంలో ఐ బొమ్మ ప్రకటన విడుదల చేసింది. తమ సేవలను శాశ్వతంగా నిలిపివేశామని వెబ్‌సైట్లో పేర్కొంది. మీకు ఇటీవల తమ గురించి తెలిసి ఉండొచ్చని, లేదంటే మొదటి నుంచి నమ్మకమైన అభిమానై ఉండొచ్చని తెలిపారు. ఏదేమైనా మీ దేశంలో తమ సేవ శాశ్వతంగా నిలిపివేశామని చెప్పేందుకు చింతిస్తున్నామని అన్నారు. అందుకు క్షమాపణలు కోరుతున్నామని బొమ్మ ప్రకటనలో వెల్లడించింది.

# రష్యాతో వ్యాపారం చేసే దేశాలపై 500 శాతం సుంకాలు : ట్రంప్

**అమెరికా :** రష్యాతో వ్యాపార, వాణిజ్యాలు చేస్తున్న అన్ని దేశాలపై అతి తీవ్ర ఆంక్షలను విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరించారు. రష్యా నుంచి ముడి చమురును కొనే, దాన్ని రీసేల్ చేసే దేశాలపై 500 శాతం దాకా సుంకాలను విధిస్తామని ఆయన వెల్లడించారు. ఈమేరకు కఠిన ప్రతిపాదనలతో కూడిన ఓ బిల్లును అధికార రిపబ్లికన్ పార్టీ అమెరికా సెనెట్‌లో ప్రవేశపెట్టిందని తెలిపారు. ఒకవేళ ఆ బిల్లుకు అమెరికా కాంగ్రెస్ ఆమోద ముద్ర లభిస్తే, తాను స్వాగతిస్తానని ట్రంప్ చెప్పారు. 500 శాతం సుంకాలను ఎదుర్కొనే దేశాల జాబితాలో ఇరాన్‌ను చేర్చాలని తాను సూచించానని, తప్పకుండా ఆ దేశాన్ని జాబితాలో చేరుస్తారని పేర్కొన్నారు. ఫ్లోరిడా నుంచి వాషింగ్టన్‌కు బయలుదేరే ముందు విలేకరులతో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.

**'శాంక్షనింగ్ రష్యా యాక్ట్ ఆఫ్ 2025'**

రష్యా వాణిజ్య భాగస్వాములపై 500 శాతం సుంకాలను విధించే ప్రతిపాదనతో కూడిన బిల్లును అధికార రిపబ్లికన్ పార్టీ సెనెటర్ లిండ్సే గ్రాహం, విపక్ష డెమొక్రటిక్ పార్టీ సెనెటర్ రిచర్డ్ బ్లూమెంథాల్ కలిసి అమెరికా సెనెట్‌లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు పేరు 'శాంక్షనింగ్ రష్యా యాక్ట్ ఆఫ్ 2025'. 85 మంది సెనెటర్ల కనీస మద్దతుతో ఈ బిల్లును సెనెట్‌లో చర్చకు పెట్టారు. దీనికి సెనెట్‌లోని అత్యంత కీలకమైన 'విదేశీ సంబంధాల కమిటీ' ఏకగ్రీవ మద్దతు లభించే అవకాశాలు ఉన్నాయి. ఈ బిల్లుకు అమెరికా కాంగ్రెస్ ఆమోదం లభిస్తే, రష్యా వాణిజ్య భాగస్వాములపై 500 శాతం సుంకాలను విధించే అధికారం ప్రెసిడెంట్ ట్రంప్ చేతికొస్తుంది. ఈ అధికారంతో ప్రధానంగా చైనా, భారత్‌లను ట్రంప్ లక్ష్యంగా చేసుకునే అవకాశాలు ఉన్నాయని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఇక ఇరాన్, ఉత్తర కొరియాలాంటి దేశాలు ఎలాగూ ఆ జాబితాలో ఉంటాయి. ఇప్పటికే ఉక్రెయిన్‌లోని చాలా భూభాగాన్ని రష్యా ఆర్మీ ఆక్రమించుకుంది. ఇప్పుడు తూర్పు ఉక్రెయిన్‌లోని కీలకమైన రైల్వే హబ్ 'పొక్రోవ్స్క్'ను స్వాధీనం చేసుకోవడంపై పుతిన్ సేనలు ఫోకస్ పెట్టాయి. గత కొన్ని రోజులుగా ఉక్రెయిన్‌పై భీకర వైమానిక దాడులను రష్యా చేస్తోంది. మరోవైపు ఉక్రెయిన్ కూడా రష్యాలోని ముడి చమురు రిఫైనరీలపై దాడులు మొదలుపెట్టింది.

ఈ యుద్ధం తీవ్రరూపు దాలుస్తున్న తరుణంలో రష్యా మిత్రదేశాలపై 500 శాతం సుంకాలను విధించే అధికార దండాన్ని సిద్ధం చేసుకోవడంపై ట్రంప్ ఫోకస్ చేస్తుండటం గమనార్హం.

**అలస్కా భేటీ తర్వాత కూడా ఆగని యుద్ధం**

కొన్ని నెలల క్రితమే అమెరికాలోని అలస్కా వేదికగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ట్రంప్ భేటీ అయ్యారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించాలని, శాంతిని నెలకొల్పాలని సూచించారు. ఈ భేటీ తర్వాత ఉక్రెయిన్‌పై రష్యా దాడుల తీవ్రత మరింత పెరిగింది. దీంతో రష్యాతో, రష్యా మిత్రదేశాలతో కఠినంగా వ్యవహరిస్తేనే పరిస్థితులు అదుపులోకి వస్తాయనే అభిప్రాయానికి ట్రంప్ వచ్చారని పరిశీలకులు అంటున్నారు. ఈక్రమంలోనే రష్యాను ఆర్థిక మూలాలను దెబ్బతీసే ప్రయత్నాలను వేగవంతం చేశారని చెబుతున్నారు. 500 శాతం సుంకాల అంశాన్ని ఈ కోణంలోనే చూడాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు.

**చైనా, భారత్, బ్రెజిల్‌లపై భారీ సుంకాలు**

ఈ ఏడాది జులైలో సెనెటర్లు లిండ్సే గ్రాహం(రిపబ్లికన్ పార్టీ), రిచర్డ్ బ్లూమెంథాల్ (డెమొక్రటిక్ పార్టీ) ఓ సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. రష్యా వాణిజ్య భాగస్వాములుగా ఉన్న చైనా, భారత్, బ్రెజిల్‌లపై భారీ సుంకాలను విధిస్తేనే, రష్యా –ఉక్రెయిన్ యుద్ధం ఆగుతుందని వారు అభిప్రాయపడ్డారు. రష్యా మిత్రదేశాలను సుంకాలతో కట్టడి చేస్తేనే, ఉక్రెయిన్‌పై దాడులు చేస్తున్న రష్యా సైన్యానికి ఆర్థిక వనరుల కొరత ఏర్పడుతుందన్నారు. రష్యా ఆర్థిక మూలాలను బలహీనపరిస్తేనే ఉక్రెయిన్‌పై దాడుల తీవ్రత తగ్గుతుందనే భావనలో డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఉంది. ప్రస్తుతం పలు దేశాలు వాణిజ్యం ద్వారా రష్యాకు ఆర్థిక వనరులను సమకూరుస్తూ పరోక్షంగా ఉక్రెయిన్ యుద్ధంలో భాగస్వామ్యం అవుతున్నాయని అమెరికా సర్కారు ఆరోపిస్తోంది. ఇప్పటికే భారత్‌పై 50 శాతం దిగుమతి సుంకాలను అమెరికా విధిస్తోంది. ఇందులో 25 శాతం సుంకాన్ని, కేవలం రష్యా నుంచి ఆయిల్‌ను కొంటున్నందుకే విధిస్తోంది. అయితే ఈ ఏడాది అక్టోబరులో ట్రంప్ మరో కీలక ప్రకటన చేశారు. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలును భారత్ చాలావరకు తగ్గించిందని ఆయన చెప్పారు. ఆ మేరకు భారత్‌పై విధించిన సుంకాలను తగ్గిస్తామన్నారు. ఓవైపు అమెరికా, మరోవైపు ఐరోపా దేశాలు రష్యాపై ఆంక్షలను అమలు చేస్తున్నాయి. అయినప్పటికీ ఉక్రెయిన్‌పై దాడులను రష్యా ఆపడం లేదు. ఆసియాలోని పలు పెద్ద దేశాలతో వాణిజ్య సంబంధాల వల్లే రష్యా ఆర్థిక మూలాలు ఇప్పటికీ బలంగా ఉన్నాయని పరిశీలకులు అంటున్నారు. ఇప్పుడు ఆ వాణిజ్య సంబంధాలను అడ్డుకునే ప్రయత్నాల్లో అమెరికా ఉంది. ఈ దిశగా అగ్రరాజ్యం చేస్తున్న ప్రయత్నాలు సఫలం అవుతాయో, కావో వేచిచూడాలి.

# ఢిల్లీ పేలుడు కారకులు పాతాళ లోకంలో దాక్కున్నా తీసుకువచ్చి కఠినంగా శిక్షిస్తాం: అమిత్ షా

## - ప్రధాని మోదీ నేతృత్వంలో ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో సహా పెకిలించి వేస్తామని హామీ

**ఢిల్లీ:** ఢిల్లీ ఎర్రకోట బాంబు పేలుడు కారకులు ఎక్కడున్నా పట్టుకుంటామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. నిందింతులు పాతాళ లోకంలో దాక్కున్నా తీసుకువచ్చి కఠిన శిక్షలు విధిస్తామని వెల్లడించారు. హరియాణా ఫరీదాబాద్‌లో జరిగిన 32వ నార్తర్న్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఆయన, ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ నేతృత్వంలో ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో సహా పెకిలించి వేస్తామని తెలిపారు. ఇది కేంద్ర ప్రభుత్వ విధానమన్న ఆయన, మోదీ ప్రభుత్వానికి మంచి ట్రాక్ రికార్డ్ ఉందన్నారు. పాతాళ లోకంలో దాక్కున్న తీసుకువస్తామన్న ఆయన, నిందితులను చట్టం ముందు నిలబెడుతామని చెప్పారు. కాగా సమావేశం ప్రారంభమయ్యే ముందు ఢిల్లీ ఎర్రకోటతో పాటు జమ్ము కశ్మీర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్ పేలుడు ఘటనలో మరణించిన వారికి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

రాష్ట్రాలను బలోపేతం చేయడంతోనే దేశం అభివృద్ధి చెందుతుందనేది మోదీ ప్రభుత్వ విధానమని అమిత్ షా చెప్పారు. అభివృద్ధిలో ప్రాంతీయ మండళ్లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. జోనల్ కౌన్సిళ్లు చర్చలు, సహకారం, సమన్వయం, విధాన నిర్ణయాల్లో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అనేక సమస్యలను ఈ మండళ్లు పరిష్కరించాయని పేర్కొన్నారు. ప్రస్తుతం అనేక సమస్యలు పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నాయని, ముఖ్యంగా మహిళ, చిన్నారుల పట్ల జరిగిన నేరాల్లో వేగంగా న్యాయం జరగాలని తెలిపారు. పోక్సో చట్టం కింద నమోదయ్యే లైంగిక వేధింపులపై త్వరితగతిన విచారణ చేపట్టి న్యాయం అందించాలని సూచించారు. ప్రపంచంలోనే ఏ నాగరిక సమాజం కూడా మహిళలు, చిన్నారుల పట్ల చేసే నేరాలను సహించదని చెప్పారు. మహిళలు, చిన్నారుల భద్రత ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని, ఇందుకోసం ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

**15కు పెరిగిన మృతుల సంఖ్య**

నవంబర్ 10న ఢిల్లీలోని ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన కారు పేలుడు వల్ల ఇప్పటివరకు 15 మంది చనిపోయారు. ఇంకా 30కి పైగా గాయపడ్డారు. దీనిపై జాతీయ దర్యాప్తు సంస్థ దర్యాప్తు చేపడుతోంది. అలాగే ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్, క్రైమ్ బ్రాంచ్ లాంటి సంస్థలు కూడా విస్తృత స్థాయిలో దర్యాప్తు చేస్తున్నాయి. ఈ దర్యాప్తులో భాగంగా టెర్రర్ మాడ్యూల్‌కు సంబంధం ఉన్న అల్‌ఫలాహ్ యూనివర్సిటీ ఛైర్మన్ జావేద్ అహ్మద్ సిద్దిఖీకి ఢిల్లీ పోలీసులు రెండు సమన్లు జారీచేశారు.

పేలుడు ఘటనకు సంబంధించి ఒకటి ఫోర్జరీ, చీటింగ్‌కు సంబంధించి యూనివర్సిటీపై రెండు కేసులు నమోదుకావడంతో మరొక సమన్ జారీచేసినట్లు తెలుస్తోంది. యూనివర్సిటీ నిర్వహణ, వర్సిటీతో సంబంధం ఉన్న వ్యక్తులకు సంబంధించిన లింకులపై ఛైర్మన్ సిద్దిఖీ వాంగ్మూలం కీలకంకానుందని భావిస్తున్నారు. యూజీసీ, నాక్ సంస్థలు అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయానికి సంబంధించి నిబంధనల ఉల్లంఘ నలను దర్యాప్తు సంస్థల దృష్టికి తెచ్చినట్లు సమాచారం. వర్సిటీ గుర్తింపునకు సంబంధించి తప్పుడు పత్రాలపై దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు. యూనివర్సిటీ రికార్డులు, ఆర్థిక లావాదేవీలు, ఇతర అనుమతులను కూడా పరిశీలించనున్నట్లు సమాచారం.

# సీఎం పదవికి నీతీశ్ రాజీనామా

ధర్మేంద్ర ప్రధాన్‌తో సమావేశమయ్యారు. "మంత్రివర్గంలో స్థానం కోసం మేము చర్చించలేదు. ఒకటి మాత్రం స్పష్టంగా చెప్పగలను బిహార్ ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ ఎంపికవుతారు. మేము ఎప్పుడూ కేబినెట్ ర్యాంక్, శాఖల కోసం ఒత్తిడి చేయలేదు. మాకు అప్పగించిన బాధ్యతలు నిర్వహిస్తూ ప్రశాంతంగా ఉన్నాం. ఈరోజు మా పార్టీ శాసనసభా పక్ష సమావేశం జరిగింది. అందులో ఎలాంటి మంత్రిత్వ శాఖలు కోరకూడదని నిర్ణయం తీసుకున్నాం. వారు ఏం ఇచ్చినా తీసుకుంటాం. 46ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఏ స్థానం కోసం డిమాండ్ చేయలేదు."

**– జితన్ రామ్ మాఝీ, హిందుస్తాన్ అవామీ మోర్చా–ఎస్ అధిపతి**

బిహార్ ప్రస్తుత మంత్రివర్గం సమావేశమై తదుపరి చర్యలు తీసుకునేందుకు సీఎం నీతీశ్ కుమార్‌కు అధికారం ఇస్తూ తీర్మానం చేసింది. అనంతరం కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు వీలుగా ముఖ్యమంత్రి, మంత్రులు గవర్నర్‌కు రాజీనామా సమర్పించారు. అటు నవంబరు 21 నాటికి ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియ పూర్తవుతుందని బీజేపీ బిహార్ శాఖ అధ్యక్షుడు దిలీప్ జైస్వాల్ వెల్లడించారు. మంగళవారం ఉదయం రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ శాసనసభాపక్ష సమావేశం జరగనుందని జైస్వాల్ వివరించారు. తర్వాత కేంద్రం నుంచి వచ్చిన పరిశీలకుల సమక్షంలో ఎన్డీయే శాసనసభాపక్షం సమావేశం అవుతుందని, అక్కడ ముఖ్యమంత్రి ఎంపికకు సంబంధించిన లాంఛనాలు పూర్తి చేస్తామని వివరించారు. గాంధీ మైదాన్‌లో ప్రమాణస్వీకార కార్యక్రమం కోసం ప్రణాళికలు వేస్తున్నట్లు తెలిపారు. 1985 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ విజయం సాధించినా, లోక్‌దళ్ పార్టీ తరఫున హర్నౌత్ నుంచి గెలుపొంది తొలిసారి అసెంబ్లీలోకి అడుగుపెట్టారు నీతీశ్ కుమార్. ఐదేళ్ల తర్వాత ఎంపీగా ఎన్నికయ్యారు. బిహార్‌లో రిజర్వేషన్ల ఉద్యమం కొనసాగుతోన్న నేపథ్యంలో జార్జ్ ఫెర్నాండెజ్‌తో కలిసి 1994లో సమతా పార్టీని ఏర్పాటుచేశారు. 2000లో తొలిసారి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన ఆయన కేవలం వారం రోజులే (2000 మార్చి 3– 10) కొనసాగారు. అనంతరం జనతాదళ్ (యునైటెడ్)ను ఏర్పాటుచేసి, రాష్ట్రంలో మిత్రపక్షాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు. ఇప్పటివరకు తొమ్మిదిసార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.

# నిర్ణయం మీరు తీసుకుంటారా...!! మమ్మల్ని తీసుకోమంటారా...!!!

చేసి నిర్ణయం ప్రకటించాలని సూచించినా.. ఆలస్యం చేయటం పైన సుప్రీం కోర్టు సీరియస్ అయింది. దీంతో.. బీఆర్ఎస్ తాజాగా దాఖలు చేసిన పిటీషన్ పైన విచారణ సమయం లో సుప్రీం స్పీకర్ కు కోర్టు ధిక్కరణ నోటీసు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా ఎమ్మెల్యేల పై అనర్హత పిటీషన్ల విచారణ పూర్తి చేయాలని నిర్దేశించింది. ఇదే సమయంలో మీరు నిర్ణయం తీసుకుంటారా.. మేము తీసుకోవాలా అంటూ సుప్రీం కోర్టు ప్రశ్నించింది. దీంతో.. ప్రభుత్వం తరపు న్యాయవాది నాలుగు వారాల్లో విచారణ పూర్తి చేస్తామని కోర్టుకు స్పష్టం చేసారు. ఈ కేసును నాలుగు వారాలకు వాయిదా వేస్తూ సుప్రీం నిర్ణయం తీసుకుంది.

# ఉగ్రవాదులు, వారి మద్దతుదారులను భారత్ ఒకేలా చూస్తుంది : భారత ఆర్మీచీఫ్

ఉగ్రవాదులపై భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కీలక కామెంట్స్ చేశారు. ఉగ్రవాదులు, వారి మద్దతుదారులను భారత్ ఒకే విధంగా చూస్తుందని ద్వివేది అన్నారు. భారత్‌ను లక్ష్యంగా చేసుకొన్న ఉగ్రవాద గ్రూపులకు మద్దతు ఇస్తే అది పొరుగు దేశానికే నష్టమని హెచ్చరించారు. భారత్ తమ ప్రజల శ్రేయస్సుపైనే ప్రధానంగా దృష్టి పెడుతుందని, ఆ మార్గంలో ఎవరైనా అడ్డంకులు సృష్టించాలని చూస్తే అందుకు తగిన విధంగా ప్రతిస్పందిస్తామన్నారు. తాము కోరుకుంటున్నదల్లా శాంతియుత ప్రక్రియను అవలంభించాలని, అందుకు తాము కూడా సహకరిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా పాకిస్థాన్‌తో వ్యవహరించడంలో భారత్ సరికొత్త వ్యూహాన్ని అనుసరిస్తోందని ఆయన తెలిపారు. ఢిల్లీలో జరిగిన 'చాణక్య డిఫెన్స్ డైలాగ్స్' కార్యక్రమంలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్ అనేది కేవలం ట్రైలర్ మాత్రమేనని ఆర్మీచీఫ్ అన్నారు. భారత్ ఎలాంటి బెదిరింపులకు లొంగదని, భారత పురోగతికి అడ్డంకులు సృష్టించాలని చూస్తే అందుకు తగ్గ చర్యలు తీసుకోవడానికి భారత దళాలు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు."ఆపరేషన్ సిందూర్ అనేది ట్రైలర్ మాత్రమే. భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులకైనా మేము సిద్ధంగా ఉన్నాం. పాకిస్థాన్ అవకాశం ఇస్తే, పొరుగు దేశంతో బాధ్యతాయుతంగా ఎలా ప్రవర్తించాలో నేర్పిస్తాం. నేటి కాలంలో యుద్ధం వస్తే అది ఎంతకాలం కొనసాగుతుందో మనం చెప్పలేం. అందుకు తగ్గ సామాగ్రి మన వద్ద ఉండేలా చూసుకోవాలి. అవసరమైతే నాలుగు సంవత్సరాలు పాటు జరిగే దీర్ఘకాలిక యుద్ధాలకు సైతం ఆహారం, మందుగుండు సామాగ్రిని సిద్ధం చేసుకోవాలి" ఉపేంద్ర ద్వివేది, భారత ఆర్మీ చీఫ్

**మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు!..** రెండు సంవత్సరాలుగా హింసను ఎదుర్కొంటున్న మణిపూర్‌లో పరిస్థితులు చాలా వరకు మెరుగుపడుతున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రపతి ద్రౌపదిముర్ము మణిపూర్‌ను సందర్శించవచ్చునని పేర్కొన్నారు. సెప్టెంబర్ ప్రారంభంలో ప్రధాని మోదీ మణిపూర్‌ను సందర్శించారని, అక్కడి నివాసితులతో మాట్లాడారని గుర్తు చేశారు. మరోవైపు 2019లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ కశ్మీర్‌లో పరిస్థితులు చాలా వరకు మెరుగుపడ్డాయన్నారు. ఉగ్రవాదం చాలా వరకు తగ్గిందని అభిప్రాయపడ్డారు.

**చైనాతో సంబంధాలు బలపడ్డాయి!..** మరోవైపు భారత్– చైనా సంబంధాల గురించి కూడా ఆయన ప్రస్తావించారు. చర్చల అనంతరం అక్టోబర్ నుంచి భారత్– చైనాల మధ్య సంబంధాలు మెరుగుపడ్డాయని ఆర్మీచీఫ్ చెప్పారు. భారత ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య ఇటీవల జరిగిన సమావేశాల్లో వివాదాల పరిష్కారం గురించి ప్రధానంగా చర్చించారని ఆయన పేర్కొన్నారు. అంతకు ముందు2024 ఆగస్టులో షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశాలకు హాజరైన మోదీ, జిన్ పింగ్ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అదే ఏడాది అక్టోబర్‌లో కజాన్‌లో జరిగిన చివరి సమావేశం ఇరు దేశాల మధ్య సానుకూల ఫలితాలను ఇచ్చాయి. భారత్, చైనాలు ప్రత్యర్థులు కాదని అభివృద్ధి భాగస్వాములని ఇరుదేశాధినేతలు పునరుద్ఘాటించారు.

# బంగ్లా మాజీ ప్రధాని హసీనాకు మరణ శిక్ష

అభియోగాల వాదనలు విన్న ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ సోమవారం ఆమెను దోషిగా తేల్చింది.

**నిరసనకారులపై ప్రాణాంతక ఆయుధాలు ఉపయోగించారని ఆరోపణలు**

గత ఏడాది జులై–ఆగస్టుల్లో జరిగిన ఆందోళనల్లో 1400 మృతి చెందారని ఐసీటీ న్యాయమూర్తి వెల్లడించారు. తనకు వ్యతిరేకంగా ఢాకాలో విద్యార్థుల చేపట్టిన ఆందోళనల సమయంలో వారిని చంపేయమని షేక్ హసీనా ఆదేశాలు జారీ చేశారని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు. నిరసనకారులపై ప్రాణాంతక ఆయుధాలు ఉపయోగించేలా షేక్ హసీనా పోలీసులు, సైన్యాన్ని ఆదేశించారని మరో న్యాయమూర్తి తీర్పులో ప్రస్తావించారు.ాయపడినవారికి వైద్యం అందించేందుకు కూడా ఆమె నిరాకరించారని తెలిపారు. షేక్ హసీనా అధికారంలో ఉండేందుకు బలప్రయోగం చేశారని పేర్కొన్నారు. తీర్పు ఇవ్వడంలో ఏదైనా ఆలస్యం జరిగితే క్షమించాలని కోరారు.

**షూట్ ఎట్ సైట్ ఆదేశాలు**

మరోవైపు ఈ తీర్పు నేపథ్యంలో బంగ్లాదేశ్‌లో ముఖ్యంగా రాజధాని ఢాకాలో హై అలర్ట్ ప్రకటించారు. ఎవరైనా వాహనాలు తగలబెట్టేందుకు, బాంబులు విసిరేందుకు ప్రయత్నిస్తే వారిని కాల్చివేయాలంటూ ఢాకా పోలీస్ చీఫ్ షేక్ మహమ్మద్ సజ్జత్ అలీ ఆదేశాలు జారీ చేశారు. ఇక తీర్పు నేపథ్యంలో ఐసీటీ చుట్టూ భద్రతను కట్టుదిట్టం చేశారు అధికారులు.

**ఢిల్లీలోని ఓ రహస్య ప్రదేశంలో నివాసం**

విద్యార్థుల ఆందోళనలతో అనూహ్యరీతిన ప్రధానమంత్రి పీఠం నుంచి దిగిపోయిన షేక్ హసీనా గతేడాది ఆగస్టు 5న బంగ్లాదేశ్‌ను వీడి భారత్‌కు వచ్చారు. నాటినుంచి ఆమె ఢిల్లీలోని ఓ రహస్య ప్రదేశంలో నివసిస్తూ, అప్పుడప్పుడు సోషల్ మీడియా వేదికగా పలు జాతీయ మీడియాలకు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. తీర్పుకు ముందు కూడా తన దేశాన్ని ఉద్దేశించి సందేశం విడుదల చేసిన ఆమె, ఎవరూ బాధపడొద్దని అవామీ లీగ్ కార్యకర్తలను కోరారు. "నేను బతికే ఉన్నాను. ఉంటాను. ప్రజల సంక్షేమం కోసం నా పనిని ప్రారంభిస్తాను. వాళ్లు ఏ తీర్పు అయినా ఇవ్వనివ్వండి. నాకు సంబంధం లేదు. దేవుడు ఇచ్చిన ప్రాణం ఆయనే తీసుకుంటాడు. అప్పటివరకు నా ప్రజల కోసం పనిచేస్తాను. ఈ దేశం కోసం నా తల్లిదండ్రులు, తోబుట్టువులను పోగొట్టుకున్నాను. వారు నా ఇంటిని కాల్చివేశారు. గోనో భవన్ (బంగ్లా ప్రధానమంత్రి అధికారిక నివాసం) నా ఆస్తి కాదు. అది ప్రభుత్వానిది. నేను దేశం వీడిన తర్వాత దానిలో లూటీ జరిగింది. అది విప్లవం అని వారు చెప్తున్నారు. గూండాలు, ఉగ్రవాదులు విప్లవాన్ని తీసుకురాలేరు." అని హసీనా మండిపడ్డారు.

దిన పత్రిక
తొలి సమయం
మంగళవారం 18 నవంబర్ 2025

# జర్నలిస్టుల ఐక్యతకు ప్రాధాన్యం

**తొలి సమయం కరీంనగర్ నవంబర్ 16:** తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల ఐక్యతకు ప్రాధాన్యం ఇస్తామని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కరీంనగర్ సప్తగిరి కాలనీ ఎస్సారార్ ఫంక్షన్ హాల్ లో డబ్ల్యూజేఐ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యల సాధనే లక్ష్యంగా డబ్ల్యూజేఐ పని చేస్తుందన్నారు. జాతీయ స్థాయిలో 17 రాష్ట్రాలలో కార్యకలపాలు కొనసాగిస్తున్న డబ్ల్యూజేఐ తెలంగాణలో బలమైన శక్తిగా రూపుదిద్దుకుంటోందన్నారు. క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం సంఘం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నదని రావికంటి శ్రీనివాస్ వెల్లడించారు. కొన్ని యాజమాన్యాలు జర్నలిస్టులకు వేతనాలు ఇవ్వడం లేదన్న విషయంపై లేబర్ కమిషన్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఓ వైపున యూనియన్ నిర్మాణం కోసం కృషి చేస్తూనే మరో వైపున జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమాలు చేస్తున్న ఘనత డబ్ల్యూజేఐకే దక్కిందని రావికంటి శ్రీనివాస్ వివరించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరు కరుణాకర్, అనిల్ దేశాయ్, కార్యదర్శి శివనాధుని ప్రమోద్ కుమార్, కార్యవర్గ సభ్యుడు టి.సత్యనారాయణ పాల్గొన్నారు. బి ఎం ఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ కరీంనగర్ జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఆదివారం ఏర్పాటయింది. స్థానిక సప్తగిరి కాలనీలోని ఎస్ ఆర్ ఆర్ బాంకెట్ హాలులోజరిగిన సమావేశంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దారం జగన్నాథరెడ్డి(భారత శక్తి), ఉపాధ్యక్షులుగా మొగురం రమేష్, (తెలంగాణ తేజ ఎడిటర్) నర్సరీ కేదారి,(ప్రజాస్థానం దినపత్రిక) ప్రధాన కార్యదర్శిగా గుడాల శ్రీనివాస్ (దిశ), మహిళ కార్యదర్శులుగా వేముల సుమ (బతుకమ్మ టీవీ) లావణ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా రవీందర్ ( ప్రజాసాక్షి), జి రమేష్ (బీఆర్ కె న్యూస్), సంయుక్త కార్యదర్శులుగా కీసర సదానంద్ (మన తెలంగాణ), డి ఎస్ ప్రసాద్ (ఎడిటర్ తెలంగాణ న్యూస్) బూర్ల వెంకటేష్ (ప్రజాసాక్షి) కోశాధికారిగా చిటుమల్ల మహేందర్ కార్యవర్గ సభ్యులుగా కృష్ణ హరి (తెలుగు ప్రభ) అనుగు శ్రీనివాసరెడ్డి, జి రామకృష్ణ (విజయక్రాంతి), కంది శ్రీనివాసరెడ్డి (వార్త), పి సంతోష్ గౌడ్ (ఆంధ్రప్రభ), జాలి నరేష్, కస్తూరి ప్రభాకర్ (డెస్క్), ఆకుల సంజీవరావు, గంగం రాజు (వుదయం), కే రవీంద్ర చారి (జనత), ఎండి రహీముద్దీన్ (స్కై లైన్), సిహెచ్ వెంకటేష్ (నవ జ్యోతి), కే కుమార్ (జనం న్యూస్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.






# ఎస్సీ హాస్టల్ ను తనిఖీ చేసిన బయ్యారం ఎమ్మార్వో..




తొలి సమయం మహబూబాబాద్ /బయ్యారం నవంబర్ 17: సోమవారం సాయంత్రం బయ్యారం తహసిల్దార్ నాగరాజు గ్రామంలోని ఎస్సీ హాస్టల్ తనిఖీ చేసారు. ఈ సందర్బంగా వార్డెన్ కు ఆదేశాలు ఇచ్చారు. పిల్లలకు మెనూ ప్రకారం ఫుడ్ అందించాలని అన్నారు, పిల్లలకు ప్రతినెలా పీహెచ్ సి డాక్టర్ వారిచే చెకప్ చేయించాలని అన్నారు ఆహారం రుచిగా శుభ్రంగా వండించాలని, అలాగే వేడి వేడి ఆహారం అందించాలన్నారు

# చిట్యాల గ్రామానికి చెందిన పాక స్వాతి మిస్సింగ్



తొలి సమయం పెద్దవంగర నవంబర్ 17పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామానికి చెందిన పాక స్వాతి వయస్సు 20 తండ్రి పాక యాకయ్య 16 -11 - 25 రోజు మధ్యాహ్నం తొర్రూరు షాపింగ్ నిమిత్తం వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు తన ఫ్రెండు కొంతం శ్యామల తో కలిసి తొర్రూర్ కి వెళ్లి నేను తదుపరి వస్తాను నువ్వు వెళ్ళు అని చెప్పి తొరూర్ నుండి చిట్యాల కు తిరిగి రాలేదు ఆమె వేసుకున్న దుస్తులు వైట్ కలర్ లెగ్గిన్ చున్నీ బ్లూ మరియు వైట్ కలర్ టాప్ ని ధరించి గుండేటి ముఖం కలిగి చామంతి రంగులో ఉంటుంది పాకయాకయ్య తండ్రి ముత్తయ్య వ్యవసాయ పనుల నిమిత్తం పొలం దగ్గరికి వెళ్లి తిరిగి సాయంకాలం వచ్చేసరికి కనిపించకుండా వెళ్లిపోయింది చిట్యాల తప్పిపోయిన నా యొక్క బిడ్డను ఆచూకీ తెలిపి తిరిగి అప్పజెప్పల్సిందిగా స్థానిక ఎస్సై పెద్ద వంగర పోలీస్ స్టేషన్లో పిటిషన్ ఇవ్వడం జరిగింది మిస్సింగ్ కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేయనైనది ఎస్సై తెలిపారు

# ట్రాక్టర్ ఆ జాగ్రత్త గా నడపడం వలన వ్యక్తి మృతి



తొలి సమయం తొర్రూరు నవంబర్ 17 పోలేపల్లి గ్రామానికి చెందిన ధరావత్ వనిత మరియు ధరావత్ విశ్వనాథ్ కుమారుడైనటువంటి మృతుడు: ధరావత్ రామచరణ్, వయస్సు. 17 సంవత్సరాలు, తన తండ్రి అయిన ధరావత్ విశ్వనాథ్ తో, వారియొక్క TG26T1339/40 నంబర్ గల ట్రాక్టర్ పై పోలేపల్లి గ్రామ శివారులోని వారి పొలంలో గల వడ్లను తీసుకురావడం కోసం వెళ్లి, అక్కడ విశ్వనాథ్ ట్రాక్టర్ ను అజాగ్రత్తగా నడుపుతూ, ఒడ్డు ఎక్కిస్తుండగా, ట్రాలీలో ఉన్న రామ్ చరణ్ ప్రమాదవశాత్తు ట్రాలీ నుండి క్రింద పడగా, అతని మెడ మీద నుండి ట్రాక్టర్ ట్రాలీ చక్రం ( టైర్ )వెళ్లి అక్కడికక్కడే చనిపోయాడు. మృతుడి తల్లి ధరావత్ వనిత దరఖాస్తు మేరకు విశ్వనాథ్ పై కేసు నమోదు చేసి శవమునకి పోస్టుమార్టం జరిపించినది. స్థానిక ఎస్సై తెలిపారు

# కార్మిక పక్షపాతి లక్ష్మణ్ సింగ్ కు ఘనంగా నివాళులు- సిపిఎం.



లక్ష్మణ్ సింగ్ సింగరేణి కార్మికుడిగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ లో చురుకైన పాత్ర పోషించారని సుందరయ్య నగర్ భూ పంపిణీలో కీలకంగా పనిచేశారని కార్మిక సమస్యల పట్ల ప్రజల పట్ల అంకితభావంతో పనిచేసిన మహనీయుడు లక్ష్మణ్ సింగ్ అని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ అన్నారు ఆయన 13వ వర్ధంతి సందర్భంగా ఏలూరి భవన్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ ఎన్ శ్రీనివాస్, పెద్దబోయిన వెంకట నర్సయ్య,,వంగపద్ల లక్ష్మీనారాయణ,మాచర్ల సాయిలు , కోడెం బోస్, అబ్బాస్, పూసల చంద్రు, వజ్జ సురేష్ బాబు సుబ్రమణ్యం విజయ్ మోహన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరులోని శ్రీ సిరి ప్రైవేట్ హాస్పిటల్ ను ఆకస్మిక తనిఖీ...

**సాదారణ ప్రసావాలకే ప్రాముఖ్యత నివ్వాలి..**

**కన్సల్టింగ్ డాక్టర్స్ పేర్లు బోర్డ్ పై కనిపించే విదంగా అందుబాటులో ఉంచాలి**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్**

తొలి సమయం,మహబూబాబాద్,/తొర్రూర్ నవంబర్.17: సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ తొర్రూర్ లోని శ్రీ సిరి హాస్పిటల్ ఆకస్మిక తనిఖీ చేశారు ఆసుపత్రి ఆవరణ పరిసరాలు పరిశుభ్రం గా లేక పోవడం తో అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ప్రైవేట్ హాస్పిటల్స్ అన్నీ కూడా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వారు అందించే సేవలకు తీసుకునే రుసుముల ధరల పట్టికను, అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని, కన్సల్టింగ్ డాక్టర్స్ పేర్లు ప్రదర్శించాలని, అన్ని అర్హతలు కలిగిన టెక్నీషియన్స్, పారామెడికల్, సిబ్బందిని మాత్రమే నియమించుకోవాలని, వారి వివరాలు జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ ఆఫీస్ కి తెలియచేయాలని, ఒక వేళ డాక్టర్స్ ను మార్చి నట్లయితే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం లో తెలియజేయాలని అన్నారు.అనంతరం తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రా న్ని తనిఖీ చేసి నిమాట్లాడుతూ, సాధారణ ప్రసవాలను పెంచాలని, సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించే లాగా, గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కె. ప్రసాద్, స్థానిక వైద్యాధికారులు డాక్టర్ మానస, డాక్టర్ నందన, డిపి ఎంఓ వనకర్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విద్యాసాగర్, కెవి రాజు హెల్త్ ఎడ్యుకేటర్, సూపర్వైజర్ రమేష్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





# కేంద్రం అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ఎం ఎస్ పి సి టు ప్లస్ ప్రకారం చెల్లించాలి

**ఏ ఐ కె ఎమ్ ఎస్ రాష్ట్ర కోశాధికారి కామ్రేడ్ నందగిరి వెంకటేశ్వర్లు**

తొలి సమయం, మహబూబాబాద్ నవంబర్ 17:ల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ జిల్లాకార్యవర్గం ఆధ్వర్యంలో రైతాంగం పండించిన అన్ని రకాల పంటలకు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సిఫారసుల మేరకు కనీసం మద్దతు ఎం ఎస్ పి సి 2 ప్లస్ ప్రకారం కేంద్ర ప్రభుత్వం ధరలను ప్రకటించాలని ధర్నాను నిర్వహించారు అనంతరం జిల్లాకలెక్టర్ గారికి వినతి పత్రాన్ని అందజేశారు

. ఈ ధర్నాలోముఖ్యఅతిథిగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి కామ్రేడ్ నందగిరి వెంకటేశ్వర్లు ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్లు మాట్లాడారు. మెంతా తుఫాను వలన మహబూబాబాద్ జిల్లాలో 18 మండలాలలో నీట మునిగిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం వెంటనే అందజేయాలని అన్నారు. మొక్కజొన్న పత్తి వరి పంటలు మార్కెట్లోకి వస్తున్నప్పటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మూడు వారాలకు పైగా లేటుగా ప్రారంభించారని దీనివలన రైతులు గత్యంతరం లేక దళారి వ్యాపారుల వద్ద ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే తక్కువ ధరలకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని వారు ఆవేదన చెందారు కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించాలని ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ఒక కేంద్రం చొప్పున మార్క్ పేడ్ కేంద్రాలు ఐకెపి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మార్కెట్ ల వద్ద మౌలిక సౌకర్యాలు ఏర్పరచాలని, తేమ పేరుతో రంగు మారిందని పేరుతో తూకాలలో తరువు తీయడాన్ని మానుకోవాలని మార్కెట్లలో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని పత్తి పంటకు కపాస్ కిసాన్ యాప్ లో పేరు నమోదు చేసుకునే విధానాన్ని రద్దు చేయాలని ఎకరాకు ఏడు కింటాలు మాత్రమే కొంటామని, సీసీఐ పెట్టిన నిబంధనలను రద్దు చేయాలని రైతాంగం పండించిన అన్ని రకాల పంటలను ప్రభుత్వాలే కొనుగోలు చేయాలని, రైతుల అమ్మిన సరుకులకు మూడు రోజుల వ్యవధిలోనే డబ్బులను వారి ఖాతాల్లో జమ చేయాలని యాసంగి వరికి ఇవ్వవలసిన 500 బోనసును వెంటనే చెల్లించాలని, అమెరికా అధ్యక్షుడు ట్రంపు భారత వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయడానికి చేసే కుట్రలకు కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం మోకరిల్లుతూ విదేశీపత్తిని భారతదేశంలో దిగుమతి చేసుకోవడం అంటేనే భారత పత్తి రైతులను నట్టేట ముంచడమేనని,ఇలాంటి విధానాలు మోడీ ప్రభుత్వం మానుకోవాలని విదేశీపత్తిపై 30% సుంకాలు విధించాలని, భారత దేశ పత్తి రైతులను కాపాడుకోవాలని ఇప్పటికైనా మోడీ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు మానుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు బుర్కా వెంకటన్న జీ సక్రు ఊడుగుల లింగన్న మై ల యాకన్న బానోతు నరసింహ చింతా వెంకన్న దేవపంగు బిక్షం రామచంద్రుని మురళి వర్రె వెంకన్న హలవత్ లింగన్న సామా పాపయ్య తదితరులు పాల్గొన్నారు



దిన పత్రిక
తొలి సమయం
మంగళవారం 18 నవంబర్ 2025

## ఏసీబీ వలలో అవినీతి

## తిమింగలం డిటి యాకూబ్ పాషా



తొలి సమయం, ఇల్లందు,నవంబర్, 17.విధులు ఇల్లందులో.ఉండేది హైదరాబాదులో...అత్తగారి ఇంటికి వచ్చినట్టు నెలవారి మామూల కోసం.నెలకు ఒక్కసారి వసూళ్లకు వస్తారు.మామూలు ఇవ్వని డీలర్లను ముప్పు తిప్పలు పెడతారు.
అడపాదడపా తనిఖీలు.ముడుపులు ముడితే నామమాత్రపు కేసులు. ఆయన బాధ్యతలన్నీ . షాడో డిటి టెక్నిక్ అసిస్టెంట్ విజయ్ చక్కబెడతాడు. డిటి యాకూబ్ పాషా ఇప్పటికే రెండుసార్లు సస్పెండ్.అయినా మారని తీరు.మూడోసారి ఏసీబీకి చెక్కి హ్యాట్రిక్ కొట్టిన యాకూబ్ పాషా.

### పోచారం విప్లవపార్టీ కి తొలి తరం నాయకుడు కామ్రేడ్ రాసాలా సీతారాములు కు విప్లవ జోహార్లు

### సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పోచారంలోసంతాపసభ.





తొలి సమయం, ఇల్లందునవంబర్, 17.ఇల్లందు మండలం పోచారం పంచాయతీ లో సిపిఐ(ఎం ఎల్)న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు అమరుడు కామ్రేడ్ రాసాల సీతారాములు గారి సంతాప సభ పోచారం లో న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి కామ్రేడ్ తుడుం శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సభలో న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ తుపాకుల నాగేశ్వరావు, మండల కార్యదర్శి నర్సింహా రావు, జిల్లా నాయకులు యాదలపల్లి సత్యం, మండల నాయకులు మోకాళ్ళ క్రిష్ణ,సహాయ కార్యదర్శి మోతిలాల్ లు మాట్లాడుతూ పోచారం గ్రామ విప్లవ ఉద్యమ తొలితరం నాయకులలో కామ్రేడ్ రాసాల సీతారాములు ఒకరని, ఆనాటి పరిస్థితి లో పేదలకు కుడు, గూడు, నీడ, భూమి ఆత్మగౌరవం కోసం పోరాటం చేసిన విరుడని, పోచారం గ్రామ అభివృద్ధి లో క్రియశిలక పాత్ర పోసించాడని, విద్య, వైద్యం, రోడ్డు, రవాణా, కరెంట్ సౌకర్యాల కోసం పోరాటం చేసిన గొప్ప నాయకుడు అని, మాపియా ముఠా నాయకుడు శంకర్ హత్య రాజకీయ లకు భయపడ కుండా, విప్లవ పార్టీల లలో పెడ ధోరణి లకు, రివిజనిజం, నయ రివిజనిజం, పార్లిమెంటరి పంధాలకు వ్యతిరేకంగా ప్రతిఘటన రాజకీయలను బలపరిచి, ప్రతిఘటన విప్లవ సిద్ధాంతం తోనే చివరి దాకా బ్రతికాడని, నమ్ముకున్న రాజకీయలను విడువలేదని, చిలికల ను, చీలిక వాదం ను తీవ్రంగా వ్యతిరేకించాడని తెలిపారు. ఈ కార్యక్రమం లో బోయి తండా మాజీ సర్పంచ్ బానోత్ సంతు,పోచారం మాజీ సర్పంచ్ శ్రీను, మండల నాయకులు మూడు మాలు, రాజాలు,మోడెం వెంకన్న, మంగ్య, ఖాని, లక్ష్మ, హుస్సేన్,బొల్లెం లింగయ్య, కనకన్న,కోడి పాపారావుతదితరులు పాల్గొన్నారు.సభలో అరుణోదయకారులు జీవన్, కాంపాటి శ్రీను పాడిన పాట ప్రజలను ఆకట్టుకున్నాయి.
అరుణోదయ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ బొగ్గారావు వెంకన్న సీతరాములు అన్న పై రాసిన పాట ప్రజలని ఆకట్టుకుంది.

### పోచారం విప్లవపార్టీ కి తొలి తరం నాయకుడు కామ్రేడ్ రాసాలా సీతారాములు కు విప్లవ జోహార్లు

### సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పోచారంలోసంతాపసభ.



తొలి సమయం, ఇల్లందునవంబర్, 17.ఇల్లందు మండలం పోచారం పంచాయతీ లో సిపిఐ(ఎం ఎల్)న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు అమరుడు కామ్రేడ్ రాసాల సీతారాములు గారి సంతాప సభ పోచారం లో న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి కామ్రేడ్ తుడుం శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సభలో న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ తుపాకుల నాగేశ్వరావు, మండల కార్యదర్శి నర్సింహా రావు, జిల్లా నాయకులు యాదలపల్లి సత్యం, మండల నాయకులు మోకాళ్ళ క్రిష్ణ,సహాయ కార్యదర్శి మోతిలాల్ లు మాట్లాడుతూ పోచారం గ్రామ విప్లవ ఉద్యమ తొలితరం నాయకులలో కామ్రేడ్ రాసాల సీతారాములు ఒకరని, ఆనాటి పరిస్థితి లో పేదలకు కుడు, గూడు, నీడ, భూమి ఆత్మగౌరవం కోసం పోరాటం చేసిన విరుడని, పోచారం గ్రామ అభివృద్ధి లో క్రియశిలక పాత్ర పోసించాడని, విద్య, వైద్యం, రోడ్డు, రవాణా, కరెంట్ సౌకర్యాల కోసం పోరాటం చేసిన గొప్ప నాయకుడు అని, మాపియా ముఠా నాయకుడు శంకర్ హత్య రాజకీయ లకు భయపడ కుండా, విప్లవ పార్టీల లలో పెడ ధోరణి లకు, రివిజనిజం, నయ రివిజనిజం, పార్లిమెంటరి పంధాలకు వ్యతిరేకంగా ప్రతిఘటన రాజకీయలను బలపరిచి, ప్రతిఘటన విప్లవ సిద్ధాంతం తోనే చివరి దాకా బ్రతికాడని, నమ్ముకున్న రాజకీయలను విడువలేదని, చిలికల ను, చీలిక వాదం ను తీవ్రంగా వ్యతిరేకించాడని తెలిపారు. ఈ కార్యక్రమం లో బోయి తండా మాజీ సర్పంచ్ బానోత్ సంతు,పోచారం మాజీ సర్పంచ్ శ్రీను, మండల నాయకులు మూడు మాలు, రాజాలు,మోడెం వెంకన్న, మంగ్య, ఖాని, లక్ష్మ, హుస్సేన్,బొల్లెం లింగయ్య, కనకన్న,కోడి పాపారావుతదితరులు పాల్గొన్నారు.సభలో అరుణోదయకారులు జీవన్, కాంపాటి శ్రీను పాడిన పాట ప్రజలను ఆకట్టుకున్నాయి.అరుణోదయ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ బొగ్గారావు వెంకన్న సీతరాములు అన్న పై రాసిన పాట ప్రజలని ఆకట్టుకుంది.

# జీవన గమనాన్ని మార్చుతున్న పౌర గ్రంథాలయాలు

**సయ్యద్ ఖుర్షిద్:**

**కవి, రచయిత,రిటైర్డ్ జిల్లా సహకార అధికారిలి**

తొలి సమయం మహబూబాబాద్, నవంబర్.1758వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఈరోజు మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో "గ్రంథాలయాల ఆవశ్యకత " అనే అంశం మీద సెమినార్ మరియు కవి సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కవి ,రచయిత రిటైర్డ్ జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షిద్ మాట్లాడుతూ ఒక పుస్తకం ఒక వ్యక్తి జీవితాన్ని మారిస్తే, ఒక గ్రంథాలయం ఒక తరాన్ని ప్రభావితం చేస్తుంది అన్నారు., మానవుని విలక్షణమైన మేధా సంపద, ప్రతిభావంతుల ప్రజ్ఞా పాండిత్యాలు అంతరించిపోకుండా కాపాడుతాయి అన్నారు ,జీవన గమనాన్ని మార్చుతున్న పౌర గ్రంథాలయాలు జీవన గమనాన్ని మారుస్తాయి అని అన్నారు. వివేకార్జన కొరకు, విజ్ఞాన తృష్ణతో జ్ఞానపిపాసతో మేధావులే కాకుండా సామాన్యులు కూడా నిత్యం ఎందరో గ్రంథాలయాల్లో అడుగు పెడుతున్నారు. అన్నారు కావున పౌర గ్రంథాలయాలు
కుంటుపడితే ప్రజాస్వామ్యం మనుగడకు ప్రమాదం అన్నారు పౌరులు దీర్ఘకాలం లో తగిన మూల్యం చెల్లించవలసి ఉంటుంది.అన్నారు





కాబట్టి గ్రంథాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అంటూ, గ్రంథాలయ నిర్వాహకులతో పాటు గ్రంథాలయ పాఠకులకు కూడా ఎవరికి వారే గ్రంథాలయం తమ సొంత ఆస్తి వలె భావించి గ్రంథాలయాన్ని శ్రద్ధగా చూడాలి. గ్రంథాలయంలో చదువుకునే తోటి పాఠకులకు బాధ కలిగించకుండా గ్రంథాలయాన్ని సవ్యంగా వినియోగించు కొనుటకు అలవాటు పడాలి. గ్రంథాలయంలోని ప్రతి పుస్తకాన్ని ,ప్రతి వస్తువును, కాపాడుకుంటూ, నిలబెట్టుకొనుట అందరూ తమ కర్తవ్యంగా భావించాలి . అంతేకాదు ప్రజాస్వామ్యానికి విద్య పౌర గ్రంథాలయాలు రెండు కళ్ళ వంటివి ఈ రెండిట్లో ఏది లేకపోయినా కష్టమే, ఏది క్షీణించిన నష్టమే అని అన్నారు. అనంతరం గ్రంథాలయ పాఠకులకు కవి సమ్మేళనం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో రిటైర్ లైబ్రేరియన్ గూడ నరేందర్, సీనియర్ పాఠకులు టీవీ రామ నరసయ్య, గ్రంథ పాలకులు జి విజేందర్, సిహెచ్ రవి ,రుద్రారపు వీరేందర్ ,బి భూలక్ష్మి ,బి యాదమ్మ గ్రంథాలయ పాఠకులు ఉపేందర్ రెడ్డి, శారద, కవిత ,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు

# మరిపెడ మండలంలో సంక్షేమ వసతి గృహాల ఆకస్మిక తనిఖీ..







తొలి సమయం, మహబూబాబాద్ నవంబర్ 17: జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లాలోని అందరు ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు,సంబంధిత అధికారులు వారికి కేటాయించిన మండలాల పరిధిలో ఉన్న అన్ని సంక్షేమ వసతి గృహాలను పరిశీలించి ప్రస్తుత పరిస్థితులను తనిఖీలు నిర్వహించడం జరుగుతుందిఅందులో భాగంగానే ఈరోజు మరిపెడ మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, మహాత్మ జ్యోతిరావు పూలే తెలంగాణ రెసిడెన్షియల్ వసతి గృహం (బాలికలు) లను తనిఖీ చేస్తున్న దృశ్యం, ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి వసతి గృహంలోని డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, స్టడీ రూమ్, తరగతి గదులు, స్టోర్ గది పరిసరాలను పరిశీలించారు,
ప్రస్తుత శీతాకాల పరిస్థితుల నేపథ్యంలో వసతి గృహంలోని పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని నిత్యం ఆరోగ్య పరిస్థితిలను గమనిస్తూ ఉండాలని చలి తీవ్రతను ఎదుర్కొనేందుకు తగిన ఏర్పాట్లను చేయాలని, పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకుంటూ సానిటేషన్ చేయాలని అన్నారు, జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలు ప్రభుత్వ సూచనల మేరకు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు వారి వారి పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు, వసతి గృహాల పరిశీలన తనిఖీలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు,జిల్లాలోని వివిధ మండలాలలో ప్రత్యేక అధికారులు, తహసీల్దారులు, నిర్వహించిన తనిఖీ వివరాలు,

# గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



## జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

తొలి సమయం మహబూబాబాద్, నవంబర్.17:గ్రీవెన్స్ దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్లోని ప్రధాన సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ,(స్థానిక సంస్థలు, రెవిన్యూ) అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె అనిల్ కుమార్ తో కలిసి ప్రజల వద్ద నుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ పట్టణానికి చెందిన తేజావత్ అశోక్ తనకు కురవి మండలం మోదుగులల గూడెం పరిధిలోని 107/ఎ లో మూడు ఎకరాల భూమి కలదని అట్టి భూమికి లేఅవుట్ పర్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకున్నానని ఇంతవరకు ఎటువంటి లేఅవుట్ నెంబర్ సమాచారం కాని ఇవ్వలేదని దయచేసి నా సమస్యను పరిష్కరించి త్వరగా పర్మిషన్ ఇప్పించగలరని కోరారు.
మహబూబాబాద్ పట్టణానికి చెందిన కొంతమంది వ్యక్తులు సర్వేనెంబర్ 551 కింద బై నెంబర్లలో ఉన్న అసైన్ ల్యాండ్ ని 20 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసి పట్టా పొంది వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నామని మాకు ఉన్నటువంటి భూమిని కేంద్రీయ విద్యాలయమునకు కేటాయించుటకు చూస్తున్నందున తమకు న్యాయం చేయాలని కోరారు.గార్ల మండలం శేరిపురం గ్రామపంచాయతీ దుబ్బ తండా కు చెందిన లావణ్య కవిత 2019 సంవత్సరం నుండి 2024 వరకు వికలాంగుల పెన్షన్ తీసుకున్నానని తర్వాత ఇప్పుడు వికలాంగుల పెన్షన్ ఆగిపోయినదని... తాను మూర్చ వ్యాధి మానసిక వైద్యం తో సతమతమవుతున్నానని, అత్యంత నిరుపేద రాలినైన నేను ఒంటరిగా బతుకుతూ మా తల్లి గారి ఇంటి వద్ద జీవనం కొనసాగిస్తున్నానని నా పెన్షన్ తిరిగి ఇప్పించి కుటుంబ పోషణకు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించిన మొత్తం ( 97) దరఖాస్తులను సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశించారుఈ గ్రీవెన్స్ కార్యక్రమంలో డిఆర్డిఏ మధుసూదన రాజు, డిహెచ్ఎస్ఓ మరియన్న, డి ఏ ఓ విజయనిర్మల, హౌసింగ్ పీడీ రాజయ్య, సర్వే ల్యాండ్ సహాయ సంచాలకులు నరసింహమూర్తి, ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు దేశి రామ్, మెప్మా అధికారి విజయ, లీడ్ బ్యాంక్ మేనేజర్ యాదగిరి, పరిశ్రమల అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, మైనింగ్ అధికారి కలెక్టరేట్ సూపర్డెంట్ వినోద్, భూభారతి కోఆర్డినేటర్ సురేష్ వివిధ మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 14వ వార్షికోత్సవ శోభ యాత్ర







తొలి సమయం పెబ్బేరు నవంబర్ 17పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం 14వ ఆలయ వార్షికోత్సవంపురస్కరించుకొని తెల్లవారుజాము నుంచి అయ్యప్పస్వామికిఅష్టాభిషేకాలతో అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం ఉత్సవ విగ్రహాన్నితో పట్టణ పురవీధుల గుండా ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక సుభాష్ చౌరస్తా వద్ద అయ్యప్ప స్వాములు ఎరిమేలిలోరంగులుపూసుకుని పేటైతుళ్ళి ఎలా ఆడుతారో.... అదేవిధంగా నే స్థానిక సుభాష్ చౌరస్తా వద్ద అయ్యప్ప స్వాములు పేటైతుళ్ళి ఆడి కృష్ణానది వద్ద పంబ (కృష్ణా) ఆరాట్ లో అయ్యప్ప స్వామి ఉత్సవవిగ్రహానికిఅభిషేకాలతో ప్రత్యేకపూజలునిర్వహించారు. ఈకార్యక్రమంలోఅఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపకులు శ్రీ రాజ్ దేశ్ పాండే గురుస్వామి తో పాటు వారి శిష్య బృందం మరియు పెబ్బేర్ అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## నర్సింహులపేట మండల కేంద్రంలోని ZPHS మరియు MPPS పాఠశాలలు సందర్శించిన DSFI నేతలు.....



తొలి సమయం నర్సింహులపేట నవంబర్ 17 :నర్సింహులపేట మండల కేంద్రంలో %ఙూఖీ×% రాష్ట్ర నాయకులు ఎర్ర దిలీప్ కుమార్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారమే %ఙూఖీ×% ప్రధాన లక్ష్యం అని తెలిపారు,%ఓూఱూ% నర్సింహులపేట హైస్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలన చేసి నాణ్యత లేకపోవడంతోటి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించడం జరిగింది.లిమెస్ చార్జెస్ పెంచాలని డిమాండ్ చేశారు.

లిఎంపీపీ ఎస్ నరసింహుల పేట పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలన చేసి అదే విధంగా తరగతి గదులను పరిశీలించి అధ్యయనం చేయగా ఒక తరగతి గది లోటుగా ఉండడంతో విద్యార్థులతో మాట్లాడి తెలుసుకోగా ఒక తరగతి గదిలేక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిసింది మరి తక్షణమే దీనిని ఎంపీపీ ఎస్ పాఠశాలలో మరొక తరగతి గదిని నిర్మించాలని డిఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ నాయకులు ఎర్ర నిఖిల్ కుమార్ రావుల కిరణ్ మంద సాయి కృష్ణ జంపాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


## లైటింగ్ పెంచడం వల్లే- పోలీస్ స్టేషన్‌లో భారీ పేలుడు

జమ్మూకశ్మీర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్ పేలుడుకు సంబంధించి కీలక అప్‌డేట్ వచ్చింది. ఫోరెన్సిక్ నిపుణులు అధిక లైటింగ్‌ను ఉపయోగించడం వల్లే ఈ భారీ పేలుడు సంభవించి ఉండొచ్చని ప్రాథమిక దర్యాప్తులో గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు.ప్రమాదవశాత్తు జరిగిన ఈ పేలుడు వల్ల 9 మంది మృతి చెందగా, 27 మంది గాయపడ్డారు. ఆ విస్ఫోటనం ధాటికి పోలీస్ స్టేషన్ ధ్వంసమైంది. 300 మీటర్ల దూరంలో శరీర భాగాలు పడటం ప్రమాద తీవ్రతకు అద్దం పడుతోంది. స్టేషన్‌లో పార్కింగ్‌లో ఉన్న పలు వాహనాలు దగ్ధమయ్యాయి. అంతేకాదు చుట్టుపక్కల ఉన్న భవనాలు కూడా ధ్వంసమయ్యాయి. ఫరీదాబాద్ ఉగ్ర నెట్‌వర్క్ కేసులో స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాల నుంచి నమూనాలు తీస్తుండగా ఈ పేలుడు జరిగినట్లు అధికారులు ఇంతకు ముందే చెప్పారు.సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీ, నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ (ఎన్ఎస్‌జీ) నిపుణులు జమ్మూకశ్మీర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, ఘటనా స్థలంలో నమూనాలు సేకరించారు. ఫరీదాబాద్ నుంచి తీసుకొచ్చిన పేలుడు పదార్థాలను ఓ బహిరంగ ప్రదేశంలో భద్రపరిచారు. అయితే ఆ పెట్టెల్లోని ద్రవరూప రసాయనాలను పరిశీలించేందుకు లైటింగ్‌ను పెంచారని, దీంతో భారీ పేలుడు సంభవించి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. లైటింగ్‌ను పెంచడం ద్వారా వెలువడిన వేడి లేదా సల్ఫ్యూరిక్ యాసిడ్ నుంచి వచ్చిన పొగలు ఆ రసాయన మిశ్రమంతో చర్య జరిపడం వల్ల పేలుడు జరిగి ఉండవచ్చని అంచనా వేశారు.

# ప్రభుత్వ వైద్యురాలు పసుమర్తి సాయి చరిష్మా ను ప్రశంసించిన మంత్రి పొంగులేటి.

తొలి సమయం, ఇల్లందు నవంబర్, 17.స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో గత రెండున్నర సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తు, రోగులకు సేవలు అందించడంలో గాని,విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేస్తున్న కారణంగా ప్రభుత్వ వైద్యురాలు పసుమర్తి సాయిచరిష్మను రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఆదివారం ఇల్లందు పర్యటనలో ప్రభుత్వ వైద్యశాల లో ఒక కార్యక్రమంలో పాల్గొని అక్కడ ఏర్పాటుచేసిన సభ, సమావేశంలో డాక్టర్ చరిష్మాను ప్రశంసాపత్రంతో ప్రశంసించారు.. మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఐటిడిఎ పి ఓరాహుల్ , డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు, వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ హర్షవర్ధన్, ఆర్ ఎం. ఓ లు రామ్ నివాస్ , వైద్యశాల వైద్యులు డాక్టర్ చరిష్మకు ప్రశంస పత్రం అందజేసే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వైద్య విధాన పరిషత్ వైద్యశాలలో జిల్లా అధికారి డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు , ఇల్లందు ప్రభుత్వ వైద్యశాల లో పనిచేస్తున్న వైద్యుల పనితీరు బేశు గ్గా ఉందని అన్నారు. సూపర్ డేండెంట్ డాక్టర్ హర్షవర్ధన్ ను, గైనకాలజిస్ట్ సింధూను సౌకర్యాలను గురించి అడిగి తెలుసుకున్నారు.. వైద్యశాల అభివృద్ధికి ఎంత ఖర్చైనా పర్లేదు అని పేదలకు వైద్య సౌకర్యాలు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని అన్నారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం ఎంత ఖర్చయినా పర్లేదని మంత్రి పొంగులేటి అన్నారు. డాక్టర్ సాయి చరిష్మా మాట్లాడుతూ పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన ఇల్లందులో తెలంగాణ ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ లో కి వైద్యశాల చేరిన తరువాత ఎమ్మెల్యే కోరం కనకయ్య ,జిల్లా కలెక్టర్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు ఆధ్వర్యంలో స్పెషలైజేషన్ వైద్యులు నియామకాలు, మౌలిక సదుపాయాలు కల్పన తో ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ప్రత్యేక వైద్య సేవలు అందుతున్నాయని ఆమె అన్నారు..










# మరణశిక్ష తీర్పు మోసపూరితమంటూ హసీనా ఆగ్రహం- ఆమెను అప్పగించాలని భారత్‌కు బంగ్లా వినతి

"మహ్మద్ యూనస్ నేతృత్వంలోని ప్రభుత్వ పాలనలో బంగ్లాదేశ్‌లోని లక్షలాది మంది విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. వారి ప్రజాస్వామ్య హక్కులను కాలరాసేందుకే యూనస్ ప్రయత్నిస్తున్నారు. ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యూనల్ న్యాయం అందించడానికి విచారణ చేస్తున్నట్లు కనిపించడం లేదు. కేవలం అవామీ లీగ్‌ను అంతం చేసి తాత్కాలిక ప్రధాని యూనస్ ఆయన మంత్రులు వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆయన పాలనలో ప్రజా సేవలు అస్తవ్యస్థమయ్యాయి. హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులు పెరిగాయి. ముఖ్యంగా మహిళల హక్కులను అణచివేస్తున్నారు. ఇస్లాం మతతత్వ వాదులు ప్రభుత్వ పరిపాలనలో జోక్యం చేసుకుని బంగ్లాదేశ్‌కు ఉన్న సెక్యూలర్ ప్రభుత్వాన్ని అపఖ్యాతి చేస్తున్నారు. జర్నలిస్టులను బంధించి హింసిస్తున్నారు. దేశ ఆర్థిక వృద్ధి క్షీణించింది."

హసీనాను అప్పగించాలని భారత్‌కు బంగ్లా వినతి

మరోవైపు షేక్ హసీనాను తిరిగి అప్పగించాలని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం భారత్‌ను విజ్ఞప్తి చేసింది. ఆమెతో పాటు మాజీ హోం మంత్రి అసదుజ్జమాన్ ఖాన్ కమల్‌ను వెంటనే అప్పగించాలని కోరింది. భారత్-బంగ్లాదేశ్‌ల మధ్య ఉన్న ద్వైపాక్షిక సంబంధాల ప్రకారం ఇద్దరు దోషులను తిరిగి అప్పగించాల్సిన బాధ్యత భారత్ పై ఉందని తెలిపింది. దోషులుగా తేలిన ఇద్దరు వ్యక్తులకు ఆశ్రయం కల్పించడం న్యాయాన్ని అందించకపోగా స్నేహపూర్వక సంబంధాలను దెబ్బతీస్తుందని పేర్కొంది.

హసీనా తీర్పుపై భారత్ స్పందన

షేక్ హసీనాపై వెలువడిన తీర్పుకు సంబంధించి భారత విదేశాంగ శాఖ ప్రకటన విడుదల చేసింది. షేక్ హసీనాపై ట్రైబ్యునల్ తీర్పును భారత్ పరిగణనలోకి తీసుకుందని వెల్లడించింది. పొరుగు దేశంగా బంగ్లా ప్రజల ప్రయోజనాలకు భారత్ కట్టుబడి ఉందని తెలిపింది. బంగ్లాలో శాంతి, ప్రజాస్వామ్యం, సుస్థిరతకు



భారత్ కట్టుబడి ఉందని చెప్పింది. అన్ని వర్గాలతోనూ ఎల్లప్పుడూ నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తామని వివరించింది.కాగా అంతకుముందు ఢాకా అల్లర్ల కేసులో ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ సంచలన తీర్పు వెలువరించింది. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా సహా మాజీ హోంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్ కమల్‌ను దోషిగా తేల్చి మరణ శిక్ష విధించింది. అప్పటి పోలీస్ చీఫ్ చౌధురి అబ్దుల్లా అప్రూవర్‌గా మారడంతో ఐదేళ్ల కారాగార శిక్ష విధించింది. తనకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులను చంపేయాలని పోలీసులు, సైన్యాన్ని హసీనా ఆదేశించారని న్యాయమూర్తులు తీర్పులో పేర్కొన్నారు. నిరసనకారులపై దాడుల చేసేలా అవామీ లీగ్ అనుబంధ విద్యార్థి సంఘాలను హసీనా ఉసిగొల్పారని తెలిపారు. గాయపడినవారికి వైద్యం అందించేందుకు ఆమె నిరాకరించారని వెల్లడించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులను రజాకార్లుగా పేర్కొంటూ హసీనా వారిని రెచ్చగొట్టారని న్యాయమూర్తులు తీర్పులో పేర్కొన్నారు. ఢాకా విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులపై అవామీ లీగ్ పార్టీకి చెందిన అనుబంధ విభాగాలు దాడి చేసినట్లు ప్రాసిక్యూషన్ ఆధారాలను సమర్పించిందని త్రిసభ్య ధర్మాసనం తీర్పులో పేర్కొంది.

ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటా వ్యవస్థను పునరుద్ధరించడాన్ని నిరసిస్తూ గతేడాది జులైలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో పోలీసులు, విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణలో అనేక మృతిచెందారు. పరిస్థితి హద్దు దాటడంతో చివరకు హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి గతేడాది ఆగస్టు 5న బంగ్లాదేశ్‌ను వీడి భారత్‌కు వచ్చారు. అప్పట్నుంచి ఆమె దిల్లీలోని ఓ రహస్య ప్రదేశంలో నివసిస్తూన్నారు. అనంతరం బాధ్యతలు చేపట్టిన యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం వాటిపై న్యాయ విచారణకు ఆదేశించింది. దాదాపు ఏడాదికిపైగా విచారణ జరిపిన న్యాయస్థానం తాజాగా తీర్పు వెలువరించింది.

# డిజిటల్ అరెస్ట్- మహిళా టెకీ నుంచి రూ.32 కోట్లు కొట్టేసిన కేటుగాళ్లు

: సైబర్ నేరగాళ్లు సామాన్యులనే కాదు, విద్యావంతులను, టెక్ నిపుణులను కూడా మోసం చేస్తున్నారు. బెంగళూరుకు చెందిన ఓ సీనియర్ మహిళా ఐటీ ఉద్యోగిని డిజిటల్ అరెస్ట్ చేస్తామని బెదిరించి ఏకంగా రూ.32 కోట్లు కొట్టేసిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. డిజిటల్ అరెస్టు పేరుతో జరిగిన సైబర్ మోసాల్లో ఇదే అతి పెద్దదని పోలీసులు చెబుతున్నారు.

ఇంతకీ ఎలా మోసం చేశారంటే?

"బెంగళూరులోని ఇందిరానగర్‌లో ఉమారాణి (57 ఏళ్లు) నివసిస్తున్నారు. ఆమె ఓ ఐటీ ఉద్యోగి. 2024 సెప్టెంబర్ 15న ఓ వ్యక్తి ఆమెకు ఫోన్ చేశాడు. తాను డీహెచ్ఎల్ కొరియర్ కంపెనీ ప్రతినిధి అని చెప్పి, మీ పేరుతో 3 క్రెడిట్ కార్డులు, 4 పాస్‌పోర్టులు, నిషేధిత ఎండీఎం డ్రగ్స్ ఉన్న ప్యాకేజీ- ముంబయిలోని అంధేరీ కొరియర్ సెంటర్‌కు వచ్చిందని అన్నాడు. దీనితో ఉమారాణి తాను బెంగళూరులో నివసిస్తున్నాని, ఆ ప్యాకేజీతో తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. దీనితో ఆ వ్యక్తి, మీ ఫోన్ నంబర్‌తో ఆ ప్యాకేజ్ లింక్ చేయబడి ఉందని, అది సైబర్ నేరం కావచ్చని పేర్కొన్నాడు. అంతేకాదు దానిపై సైబర్ క్రైమ్ సెల్‌కు ఫిర్యాదు చేయమని చెప్పాడు. దీనికి ఉమారాణి స్పందించేలోపు, అతనే ఓ వ్యక్తికి కాల్ చేసి అతను సీబీఐ అధికారి అని బాధితురాలికి తెలిపాడు. ఆ సైబర్ నేరగాడు సీబీఐ అధికారిలాగా నటిస్తూ, ఉమారాణి నుంచి పలు వివరాలు సేకరించాడు. ఆమెపై సీబీఐ నిఘా ఉంచిందని బెదిరించాడు. అంతేకాదు దీని గురించి స్థానిక పోలీసులకు చెప్పవద్దని హెచ్చరించాడు. దీని గురించి ఎవరికైనా తెలియజేస్తే, ఆమె కుటుంబం మొత్తాన్ని కేసులో ఇరికిస్తామని బెదిరించాడు. దీనితో ఆమెకు ఏం చేయాలో తోచలేదు. పైగా తన కుమారుడి వివాహం దగ్గరలో ఉండడంతో, ఆ మోసగాళ్లు చెప్పినట్లే ఆమె చేసింది.

అక్కడికి కొన్ని రోజుల తర్వాత, సీబీఐ అధికారినంటూ చెప్పుకున్న ఆ మోసగాడు మళ్లీ ఫోన్ చేశాడు. ఈసారి అతను వీడియో కాల్ చేసి, ఉమారాణిని డిజిటల్ అరెస్టు చేస్తామని బెదిరించాడు. ఆ తరువాత రాహుల్ యాదవ్ అనే మరో వ్యక్తిని వారం రోజుల పాటు ఆమెను పర్యవేక్షించడానికి నియమించాడు. వాస్తవానికి ఆ సమయంలో ఆమె వర్క్ ఫ్రం హోమ్ చేస్తున్నారు. అదే విషయాన్ని మోసగాళ్లుకు చెప్పారు.

# టమాట సాగుకు అనువైన రకాలు



సంవత్సరం పొడువునా అన్ని ఋతువుల్లోనూ సాగుచేయవచ్చు. అధిక ఉష్ణోగ్రత, ఎక్కువ వర్షపాతం మరియు వడగాల్పుల వల్ల మొక్కల పెరుగుదల తక్కువగా ఉంటుంది. అంతేకాకుండా అధిక ఉష్ణోగ్రతను తట్టుకునే రకాలు అందుబాటులో లేకపోవటం, చీడపీడల ఉదృతి కూడా అధికంగా ఉండటం వలన రైతులకు ఆశించిన స్థాయిలో దిగుబడులు రాకపోవటమే కాకుండా పెట్టుబడి వ్యయం అధికమవుతుంది. కావున రైతులు విత్తన ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకొని సాగుకు అనువైన రకాలు ఎంచుకోవడం వలన మంచి రాబడి మరియు అధిక దిగుబడులను పొందవచ్చును.

**సాగుకు అనువైన రకాలు:**

పూసా రూబీ: ఈ రకం నాటిన 60-65 రోజులకే కోతకు వస్తుంది. పండ్ల పరిమాణం మధ్యస్థంగా వుండి లోతైన గాళ్ళు కలిగివుంటాయి. దీని మొత్తం పంటకాలం 130-135 రోజులు. మరియు ఇది ఎకరాకు 12 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

పూసా ఎర్లీడ్వార్ఫ్: దీని పంట కాలం 120-130 రోజుల్లో పూర్తవుతుంది. మరియు నాటిన 60 రోజుల లోపే కాపునిస్తుంది. పండ్ల పరిమాణం పూసారూబీ కన్న పెద్దగా వుండి తేలికపాటి ఎరుపు రంగు కల్గి ఉంటుంది. వర్షాకాలం మరియు వేసవిలో ముందుగా నాటుకొనేందుకు అనుకూలం. దిగుబడి ఎకరాకు 12 టన్నులు వరకు వస్తుంది.

పి.కె.యం.-1 : ఈ రకం అన్ని కాలాలలో సాగుచేయడానికి అనుకూలంగా ఉంటుంది. మొక్కలు చిన్నవిగా ఉండుట వలన ఎకరానికి ఎక్కువ మొక్కలు నాటవచ్చును. దీని కాలపరిమితి 130-135 రోజులు. ఇది ఎకరాకు 10-12 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

మారుతమ్: పండ్లు గుండ్రంగా, మధ్యస్థంగా వుంటాయి. ఇది వేసవి కాలానికి అనుకూలమైన రకం. పంటకాలం 135-140 రోజులు. ఎకరానికి 12-14 టన్నుల దిగుబడినిస్తుంది.

అర్క వికాస్: ఈ రకం వేసవి పంటకు అనుకూలం. పండ్ల పరిమాణం పెద్దగా, గుండ్రంగా చదునుగా ఉంటుంది. ఇది తాజా కాయకూరగా వాడుటకు అనుకూలమైనది. దీని పంటకాలం 105-110 రోజుల వరకు ఉంటుంది. మరియు ఎకరానికి 14.5-16 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

అర్క సౌరభ్ : పండ్ల పరిమాణం పెద్దగా, గుండ్రంగా ఉంటుంది. ప్రాసెసింగ్ కు మరియు కాయగూరగా అనుకూలం. దీని పంటకాలం 105-110 రోజులు. ఎకరానికి 14 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

పూసా హైబ్రిడ్ 4 బీ ఈ రకం నులిపురుగులను తట్టుకునే శక్తి కలిగి ఎకరాకు 10 నుండి 14 టన్నుల దిగుబడినిస్తుంది.

పూసా సదా బహార్ బీ ఈ రకం 8 డిగ్రీల సెల్సియస్ నుండి 30 డిగ్రీల సెల్సియస్ వరకు ఉన్న వాతావరణంలో పెరగటానికి అనుకూలంగా ఉంటుంది. ఎకరానికి 10 నుండి 14 టన్నుల వరకు దిగుబడినిస్తుంది.

అర్క మేఘాలి: ఇది వర్షాధార పంటగా వేయటానికి అనుకూలమైన రకం. మొత్తం పంటకాలం 130 రోజుల్లో పూర్తవుతుంది. ఎకరానికి 7-8 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

అర్క అలోక్: ఈ రకం వడలు తెగులును తట్టుకునే శక్తి కలిగి వుంటుంది. తాజా కూరగాయగా అనుకూలం. ఎకరానికి 18 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

అర్క రక్షక్: ఇది ఆకుముడత వైరస్, ఆకుమాడు తెగులు, మరియు వడల తెగులును తట్టుకునే శక్తి కలిగిన ఉత్తమమైన రకం. పండ్లు లోతైన ఎరుపు రంగు కలిగి మధ్యస్థంగా వుంటాయి. పంటకాలం 140 రోజుల వరకు ఉంటుంది. ఎకరానికి 30 టన్నుల వరకు దిగుబడిని ఇస్తుంది.

వేసవి పంటకు అనుకూలమైన రకాలు : మారుతమ్, పికెయమ్-1, అర్క వికాస్, అర్క సౌరభ్.

సంకర జాతి రకాలు : అర్క రక్షక్, అర్క సామ్రాట్, అర్క వర్ధన్, అర్క విశాల్, అర్క అభేద్, రూపాలి, రష్మి, నవీన్, మీనాక్షి, అవినాష్-2, బిఎస్ఎస్-20, అన్నపూర్ణ, యుఎస్-618, సిరి, లక్ష్మి, యు.ఎస్.-440, అభిలాష్, శుభం, ప్రభవ్. ప్రాసెసింగ్ కి అనుకూలమైన రకాలు: అర్క రక్షక్, అర్క రోషిణి, అర్క రేష్మి, అభినవ్.

తీగరకాలబీ అర్క సౌరబ్, ఆర్క వికాస్, పూసా రూబీ, పూసా ఉపహల్, పంత్ మహల్, పూసా దివ్య ఇవి తీగరకాలు.

పొదరకాలు బీ పూసా ఎర్లీ డ్వార్ఫ్, పూసా గ్రారావ్, పూసా సాదబాహర్, రత్న రూపాలు, అవినాష్ 2, కో3, హిస్సార్ లలిమ, రజని, రోమా మొదలైనవి పొద రకాలు.

# విదేశీ కూరగాయల సాగుతో కోటీశ్వరులు అయ్యే అవకాశం.!



పస్తుతం దేశీయంగా పండించే కూరగాయలను మనం వాడుతూ ఉంటాం అయితే ఇప్పుడు చెప్పుకునే కూరగాయలు మాత్రం విదేశీ పంటలుగా చెప్పవచ్చు. వీటి ప్రత్యేకత పరిశీలిస్తే వీటికి దిగుబడి రేటు చాలా ఎక్కువగా ఉంటుంది. కిలో సుమారు 1200 నుంచి 1500 రూపాయలు వరకు మార్కెట్ ఉంటున్నట్లు తెలుస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో చిన్న సన్నకారు రైతులు రెండు మూడు ఎకరాల్లో సాగు చేస్తే అనతి కాలంలోనే లక్షాధికారులు అయ్యే అవకాశాలు ఉంటాయి. భారతదేశంలోని రైతులు ఇప్పుడు ఉద్యానశాఖ పంటలపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. దీంతో రైతుల ఆదాయం పెరిగింది. రైతులు అత్యధికంగా కూరగాయలు సాగు చేస్తున్నారు. దీంతో దేశంలో చాలా మంది రైతులు కూరగాయలు అమ్ముకుని కోటీశ్వరులుగా మారారు. ఇటీవలి కాలంలో ద్రవ్యోల్బణం పెరగడంతో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక రాష్ట్రాల్లో చాలా మంది రైతులు టమోటాలు అమ్మి కోట్లాది రూపాయలు ఆర్జించారు.

**ఆస్పరాగస్ సాగు**

విదేశీ పంటల్లో దీనిని కూరగాయలుగా వినియోగించుకుంటూ ఉంటారు. బహిరంగ మార్కెట్లో వీటి ధర కిలో 1500 వరకు ఉంటుంది. సాధారణ మధ్యతరగతి వారు కాకుండా ధనవంతులు మాత్రమే వీటిని తినే అవకాశం ఉంది. వీటి ద్వారా మనిషి ఆరోగ్యం పెరుగుతుందని అనేక వ్యాధుల నుంచి ఉపశమనం కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు. బోకు టీ కూడా విదేశీ కూరగాయ దీరు సాగు భారతలో ప్రారంభమైంది ఒక బుక్ 120 రూపాయల నుంచి ఉంటుంది దీనిని పది ఎకరాల్లో వ్యవసాయంగా ఎంచుకుంటే రెండు మూడేళ్ల కోటీశ్వరులు అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి

టమాటాలో ఓరకమైన పంటగా గుర్తింపు ఉంది. దీని సైజు మాత్రం టమాటా అంత ఉండదు. కానీ కొద్ది చిన్నగా ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు. వీటిధర సాధారణ టమాటాలతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉంటుంది. 400 నుంచి 500 రూపాయలు ధర ఉంటుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. దీనిని సాగు చేస్తే రైతు రాజుగా మారిపోతాడు అనడంలో సందేహం లేదు. దీని సాగులో మాత్రం మెలకువలతో పాటు జాగ్రత్తలు కూడా తీసుకోవాల్సి ఉంది. వీటిని వ్యవసాయంగా ఎంచుకునేటప్పుడు పలువురు నిపుణుల సహాయ సహకారాలు సూచనలు తీసుకోవడం చాలా ఉత్తమం. పంట దిగుబడిని బట్టి అంత ఆదాయం వస్తుందని సందేహం లేదు.


# కంజు పిట్టల పెంపకంలో ఆదాయం.!



కంజు పిట్టలనే పరిఘ పక్షులు అని అంటారు. అవి చూడటానికి చిన్నవిగా, మన పిచ్చుకల మాదిరిగా, కొంచెం పెద్దగా ఉండి కరెంటు తీగల మీద అలా తారస పడుతూ ఉంటాయి. అవి అడవి జాతికి చెందినవి. పెద్దులో పెంచుకోవడానికి జపనీస్ క్వయిల్ అనువైన రకం. ఈజపనీస్ క్వయిల్ ను మాంసం గుడ్లు ఉత్పాదన కోసం పెంచుకోవచ్చు. మిగతా కోళ్ల రకాలతో పోలిస్తే కంజు పిట్టలకు వ్యాధి నిరోధకత చాలా ఎక్కువ. ఎటువంటి టీకాలు అవసరం లేదు.ఈపిట్టలు 5 వారాల వయస్సుకే మాంసం కోసం అమ్ముకోవచ్చు. మరల ఆరో వారం నుంచి గుడ్డు పెట్టడం మొదలు పెడుతాయి. ఐదు వారాల వయస్సులో ఇవి 100-200 గ్రా వరకు బరువు తూగుతాయి. వీటి మాంసంలో మాంసకృత్తులు మిగతా కోళ్ల మాంసం కంటే అధిక మోతాదులో లభిస్తాయి. దేశంలోని మొత్తం కోళ్ల సంఖ్యలో 1.8 శాతం కంజు పిట్టలున్నాయి. మారిన ఆహారపు అలవాట్లు పెరిగిన తలసరి ఆదాయం కలిగిన అవగాహన వల్ల నేడు రైతులు ప్రత్యామ్నాయ కోళ్ల పట్ల మక్కువ చూపిస్తున్నారు. అటువంటివాటిలో కంజు పిట్టల పెంపకం ఒకటి. కంజు పిట్టల ఉదర భాగం బూడిద రంగు కలిగి శరీరం మొత్తం ముదురు నుంచి లేత గోధుమ రంగులో ఉంటుంది. బయట మార్కెట్లో పిల్లలు లభ్యం అవుతాయి. పిల్లలు ఏడు తొమ్మిది గ్రాముల బరువు ఉండి సున్నితంగా ఉంటాయి. వీటికి మొదటి వారంలో 95, 99 ఫారన్ హిట్ వరకు వేడిని అందించాలి. మొదటి వారంలో తీసుకునే జాగ్రత్తలు దాదాపు ఫారన్ హిట్ కోడి పిల్లల బ్రూడింగ్ మాదిరిగానే చేసుకోవాలి కాకపోతే కంజు పిట్టలు చిన్నపాటి శరీరం వలన వాటికి మామూలు ఇతర కోడి పిల్లల కంటే అధిక ఉష్ణోగ్రతను అందించాలి.ఒక బ్రీడర్ 100- 150 అంగుళాలు వెడల్పుగా ఉంటే దానిలో 250- 300 వరకు పిల్లలను ఉండవచ్చు. మొదటివారం తర్వాత నుంచి ఉష్ణోగ్రతను ఐదు ఫారెన్ హిట్ చొప్పున తగ్గిస్తూ అది 70- 75 ఫారం హిట్ వచ్చేవరకు బ్రీడింగ్ చేయాలి. దాదాపు మూడు వారాల వయసు వచ్చేసరికి ఈకలు బాగా పెరిగిన తరువాత మగ ఆడ కంజులను వేరు చేయవచ్చు. సాధారణంగా ఆడపక్షులు ఉదర భాగంలో ఉండే ఈకల పైన నల్లటి మచ్చలు ఉండి మగవాటి కంటే అధిక బరువు తూగుతాయి. మగ పక్షులు ఉదర భాగం గోధుమ వర్ణంలో ఉంటుందికంజు పిట్టలు ఆరో వారం నుంచి గుడ్లు పెట్టడం మొదలుపెడతాయి. అవి 13 -14 వారాలు వచ్చేసరికి గుడ్లు ఉత్పత్తి 90-95 శాతానికి చేరుతోంది. ఏడాదికి దాదాపు 250 270 గుడ్లను ఉత్పత్తి చేస్తాయి. గుడ్లు 10 12 గ్రాముల బరువు ఉండి, పెంకు కొంచెం నల్లని మచ్చలతో ఉంటుంది. పోషణ పరంగా కోడిగుడ్డు కంటే రెండు శాతం అధిక మాంసకృతులు ఇందులో లభ్యమవుతాయి.

కంజు పిట్టలకు, మిగతా కోళ్ల కంటే కొంచెం అధిక మోతాదులో మాంసకృతుల అవసరం. బయట మార్కెట్లో ప్రత్యేకంగా కంజు పిట్టలు దాణా లభిస్తే దొరికిన దాణాకి కొద్ది మోతాదుల అవసరం మేరకు సోయా చెక్కని కలిపి వాడుకోవాలి. సాధారణంగా కంజులు మొదట అయిదు వారాల వయసు వరకు 500-600 గ్రాముల వరకు దాణా తింటాయి. గుడ్లు పెట్టే దశలో దాదాపు రోజుకు సగటు 25 గ్రాములు దాణా అవసరం.

# పంటల నేల సారాన్ని పెంచుతున్న బయోచార్.!



ప్రస్తుతం నూతన సాంకేతిక పరిజ్ఞానంలో భాగంగా అనేక రకాల కలుపు మందులు, సస్యరక్షణ మందులు విచక్షణ రహితంగా చల్లడం వల్ల పర్యావరణం కలుషితం అవుతోంది. ఈవిషపూరిత రసాయనాలు మట్టిలో కలిసిపోయి నేల నిస్సారం అవుతుంది. రసాయన మందులు పంటలపై చల్లినప్పుడు కొంతవరకే పురుగులు, తెగుళ్ళ, కలుపు నివారణకు ఉపయోగపడి, మిగిలినవి నేలలో గాలిలో నీటిలో కలిసి మానవాళి ఆరోగ్యం పై ప్రభావం చూపుతున్నాయి.ఈనేపథ్యంలో ప్రకృతి వ్యవసాయం లేదా సేంద్రీయ మార్గంపై మనం దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సేంద్రియ పద్ధతులు పాటించి వ్యవసాయం చేసినట్లయితే నేలను మట్టిని సుసంపన్నం చేసుకొని వాటిని సంరక్షించి భావితరాలకు అందించవచ్చు. ప్రకృతి వ్యవసాయం అంటే జీవామృతం ఘనజీవామృతం పంచగావ్య వంటి మాత్రమే కాదు. ప్రకృతి నుంచి లభించే వ్యవసాయ వ్యర్థాలను సేంద్రియ పద్ధతుల్లో పోషకాలు అందిచేలా మార్చుకోవచ్చు, నేలలో ఉండే సూక్ష్మ స్థూల పోషకాలను మొక్కకు సరఫరా చేయడంలో నేలకు అవసరమైన మేలు చేసే సూక్ష్మజీవుల పెంపుదలలో వేస్ట్ టు వెల్త్ లో భాగంగా మనం బయోచార్ ను ఉపయోగించి నేలను సంరక్షించుకోవచ్చు. బయోచార్ అనేది అనేక వ్యవసాయ ప్రక్రియలో ఉపయోగించే బొగ్గ వంటి పదార్థం. దీనిని వ్యవసాయ వ్యర్ధాల నుంచి బొగ్గును తయారు చేసుకొని తిరిగి మళ్లీ పొలంలో వెదజల్లే కోవాలి. తక్కువ ఖర్చుతో భూసారని పెంచుకోవడానికి ఇది ఒక మార్గం. బయోచార్ ను పంట భూములకు అందించడం వల్ల ఎక్కువ పోషకాలను మట్టిలోనే ఉంచి భూగర్భ జలాల కాలుష్యాన్ని తగ్గిస్తుంది. అధిక కార్బన్ కలిగిన ఘనవ్యర్థాలను ఉపయోగించి తయారు చేసుకున్న బయోచార్ ఉత్తమ బల్కింగ్ ఏజెంట్ గా ఉపయోగపడుతోంది ఇది పశువుల ఎరువు లో ఉండే నైట్రస్ ఆక్సైడ్ ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడుతుంది. బయోచార్ ను వాణిజ్యపరంగా ఆధునిక పద్ధతుల ద్వారా తయారు చేస్తున్నారు. బయోచార్ ను నీడ కలిగిన ప్రదేశంలో మాత్రమే నిల్వ చేసుకోవాలి. పొలంలో తేమ ఉన్నప్పుడు మాత్రమే పంటకు అందించాలి. బయోచారును మన దేశంలో కొన్ని ప్రైవేటు కంపెనీలు తయారు చేస్తున్నాయి. బయోచార్ తో పాటు కొన్ని రకాల ఉత్పత్తులు అయినా వర్మి కంపోస్ట్ బయోచార్ ఎరువులు వంటివి తయారు చేస్తున్నారు. వీటి ధర ఎక్కువగా ఉండటం వల్ల పంటల ఉత్పత్తి ఖర్చు కూడా పెరుగుతుంది. అందువల్ల రైతులు తమ పొలంలోనే వ్యర్థాలను బయోచార్ ను తయారు చేసుకోవాలి. దీనిని ఒక కిలో నుండి రెండు కిలోల వరకు పండ్ల మొక్కలకు అందించవచ్చు. రెండు నుంచి నాలుగు టన్నుల బయోచార్ ఎరువుగా ఒక ఎకరాకు అందించవచ్చు.

నేలలు:- ఈ పంటను ఎర్రనేలలు, నీరు ఇంకే మరియు నీరు పోయే వసతి గల నల్లరేగడి నేలల్లో సాగు చేసుకోవచ్చు . చౌడు నేలలు ఈ పంట సాగుకు అనుకూలం కావు .

విత్తన మోతాదు:- ఎకరానికి 1-1.5 కిలోలు , విత్తేటప్పుడు విత్తనం మరియు సన్నని ఇసుక 1:3 నిష్పత్తిలో కలిపి విత్తుకోవాలి

విత్తే పద్ధతి:- ఈ పంటను నేరుగా వెదజల్లె పద్ధతిలో విత్తుకోవచ్చు లేదా నారుమడి తయారు చేసుకొని 21 -25 రోజుల మొక్కలను నాటవచ్చు. వరుసల మధ్య 45 సె.మీ ,మొక్కల మధ్య 20 సె.మీ దూరం పాటించాలి .

ఎరువులు:- ఎకరానికి 50 కిలోల నత్రజని , 20 కిలోల భాస్వరం మరియు 20 కిలోల పొటాషియం ఇచ్చే ఎరువులను వెయ్యాలి. నత్రజని ఎరువు సగం మోతాదు విత్తేటప్పుడు ,మిగతా సగం 35 - 40 రోజుల దశలో వెయ్యాలి.

నీటి యాజమాన్యం:- క్వినోవా సాగుకు 350 -400 మి.మీ నీరు అవసరం అవుతుంది.

# క్వినోవా సాగులో మెళకువలు



క్వినోవా ఒక మంచి పోషక విలువలు కలిగిన ఆహార పంట . ప్రస్తుతం పాశ్చత్య దేశాలలో క్వినోవాకు ఒక ముఖ్య ఆహారంగా మంచి గిరాకి ఉన్న పంట. ఈ పంటలో 14 -18 % మాంసకృత్తులు, లైసిన్ మరియు మిథియోనైన్ అనబడే అరుదైన అమైనో ఆమ్లాలు ,విటమిన్లు బి %ఇ% ఇ, సూక్ష్మపోషకాలైన ఇనుము , కాల్షియం,మెగ్నీషియం మరియు పీచు పదార్ధం కలవు. క్వినోవా వెడల్పాటి ఆకులు గల ఏక వార్షిక ఆహార పంట. ఈ పంట సుమారు 1 %--% 1.5 మీ.ఎత్తు పెరుగుతుంది.

క్వినోవాను ప్రధానంగా విత్తనం కొరకు సాగుచేస్తారు. వీటి విత్తనాల్లో మంచి పోషక విలువలు ఉన్నప్పటికి ,విత్తన పై పొరలో “సాపోనిన్లు “ ఉండటం వలన చేదు రుచి వస్తుంది. కావున విత్తనపై పొరను తప్పనిసరిగా తొలగించాలి.

క్వినోవా విత్తనాలకు ఇప్పుడు ఇప్పుడే మనదేశంలో కూడా డిమాండ్ ఉంది. కావున ఈ పంటసాగులో కొన్ని మెళకువలు పాటించవలసిన అవసరం వుంది.

విత్తన సమయం:- సాధారణంగా క్వినోవా పంట పూత దశలో చల్లటి వాతావరణం ఉండాలి. కావున ఈ పంటను యాసంగిలో నీటి వసతి క్రింద అక్టోబరు మొదటి పక్షం నుండి నవంబర్ మొదటి పక్షం వరకు విత్తుకోవాలి. పంట పూత మఆరియు విత్తనం ఏర్పడే సమయంలో వర్షాలకు గురైతే దిగుబడి మరియు నాణ్యత గణనీయంగా తగ్గుతుంది.

నేలలు:- ఈ పంటను ఎర్రనేలలు, నీరు ఇంకే మరియు నీరు పోయే వసతి గల నల్లరేగడి నేలల్లో సాగు చేసుకోవచ్చు . చౌడు నేలలు ఈ పంట సాగుకు అనుకూలం కావు .

విత్తన మోతాదు:- ఎకరానికి 1 %--% 1.5 కిలోలు , విత్తేటప్పుడు విత్తనం మరియు సన్నని ఇసుక 1:3 నిష్పత్తిలో కలిపి విత్తుకోవాలి .

విత్తే పద్ధతి:- ఈ పంటను నేరుగా వెదజల్లె పద్ధతిలో విత్తుకోవచ్చు లేదా నారుమడి తయారు చేసుకొని 21 %--% 25 రోజుల మొక్కలను నాటవచ్చు. వరుసల మధ్య 45 సె.మీ ,మొక్కల మధ్య 20 సె.మీ దూరం పాటించాలి .

ఎరువులు:- ఎకరానికి 50 కిలోల నత్రజని , 20 కిలోల భాస్వరం మరియు 20 కిలోల పొటాషియం ఇచ్చే ఎరువులను వెయ్యాలి. నత్రజని ఎరువు సగం మోతాదు విత్తేటప్పుడు ,మిగతా సగం 3540 రోజుల దశలో వెయ్యాలి.

నీటి యాజమాన్యం:- క్వినోవా సాగుకు 350 - 400 మి.మీ నీరు అవసరం అవుతుంది. కావున పంటకాలంలో నేలను బట్టి 4 -5 తడులు ఇవ్వాలి. పూత దశలో గింజ కట్టే దశలో నీటి ఎద్దడికి గురికాకుండా చూసుకోవాలి.

సస్య రక్షణ :- ఆకు తొలిచే పురుగు మరియు పూత దశలో రెల్ల రాల్చే పురుగు ఆశిస్తే మోనో క్రోటోఫాస్ 2.0 మీ.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. రసం పీల్చు పురుగులు ఆకులపైన, కాడల పైన ఉదృతి ఎక్కువైతే,డైమిదోమేట్ 2.0 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.పంట కోత %ఇ% నూర్పిడి:- ప్రాంతాన్ని బట్టి క్వినోవా రకాలు 80 %--% 120 రోజుల్లో కోతకు వస్తాయి.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101